
నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు ఆవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 321 • పేజీలు : 8 • మంగళవారం 13 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## సుప్రీంలో కవితకు దక్కని ఊరట

- మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
- ఈడీ,సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ
- విచారణ ఆగస్టు 20కి వాయిదా వేసిన ధర్మాసనం



7లో

## హసీనాకు ఆశ్రయం సరైనదే

- కేంద్ర నిర్ణయాన్ని సమర్థించిన శశిథరూర్



**న్యూఢిల్లీ,ఆగస్టు 12 :** బంగ్లాదేశ్‌లో హింసాత్మక నిరసనల నేపథ్యంలో ప్రధానమంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి.. పారిపోయి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతుండడంపై కాంగ్రెస్ సీనియర్, ఎంపీ శశిథరూర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. షేక్ హసీనాకు ఆశ్రయం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని మిగతా 7లో

## మెడికో హంతకులను వదిలేది లేదు

- ఎంతటి వారున్నా శిక్షించి తీరుతాం
- అవసరమైతే కేసు సిబిఐకి అప్పగిస్తా
- కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం మమత

7లో



- ఆసుపత్రులను భ్రష్టు పట్టించిన మాజీ సీఎం జగన్
- పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన వైద్య రంగం
- ప్రభుత్వ ఆసుపత్రులను అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం
- వైద్యారోగ్య శాఖలో ఉత్తమ విధానాలను అమలు చేయాలి
- సదరం సర్టిఫికెట్ల జారీలో అక్రమాలపై ఆగ్రహం
- దేశంలోనే బెస్ట్ ఆసుపత్రులుగా సర్కారు దవాఖానాలను తీర్చిదిద్దండి..
- టెలి మెడిసిన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించండి
- ఆసుపత్రుల్లో పరిశుభ్రత తప్పనిసరి..రోగులకు శుభ్రమైన బెడ్‌షీట్లు అందించాలి
- రాష్ట్రంలో ఎక్కడా డోలీ మోతలు కనిపించొద్దు
- క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి



# ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించాలి

వైద్యారోగ్య శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశం

**అమరావతి,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** గత వైసీపీ పాలనలో ప్రభుత్వాసుపత్రులు భ్రష్టు పట్టాయని సీఎం చంద్రబాబు నాయుడు విమర్శించారు. జగన్ హయాంలో వైద్య రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. సోమవారం ఆయన అమరావతిలోని తన క్యాంప్ ఆఫీసులో వైద్యారోగ్య శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను దేశంలోనే అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. వైద్యారోగ్య శాఖలో ఉత్తమ విధానాలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. వైసీపీ మిగతా 7లో

# వయనాడ్ విలయం..

- వయనాడ్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు
- ఇంకా ఆచూకీ లేని 130 మంది జాడ..
- వయనాడ్‌లో ఇంకా విషాదకర పరిస్థితులు..
- అటవీ ప్రాంతాల్లో ముమ్మర గాలింపు చర్యలు
- డీఎన్ఏ నివేదిక ఆగస్టు 13లోగా వచ్చే అవకాశం
- భారీ వర్షం కారణంగా సెర్చ్ ఆపరేషన్‌కు అంతరాయం



**వయనాడ్,ఆగస్టు 12 :** కనీవినీ ఎరుగని విలయాన్ని చూసిన వయనాడ్‌లో ఇంకా విషాదకర పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే 200లకు పైగా మృతదేహాలను గుర్తించగా.. అనేక మంది జాడ ఇంకా లభించలేదు. దీంతో రెండు వారాలుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. సుమారు 130 మంది ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు మిగతా 7లో

## గతంలో వినియోగించుకోని నిధులపై చర్చలు

- నిర్మలా సీతారామన్‌తో మంత్రి పయ్యావుల కేశవ్ భేటీ
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి కేంద్ర మంత్రితో చర్చలు



**న్యూఢిల్లీ,ఆగస్టు 12 :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సమావే శమయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి కేంద్ర మంత్రితో చర్చించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు, గత ప్రభుత్వ హయాంలో మిగతా 7లో



## టిటిడి కీలక నిర్ణయం

- తిరుమలకు ద్విచక్ర వాహనాల రాకపోకలపై ఆంక్షలు..
- తిరుమల ఘాట్‌రోడ్‌లో మళ్ళీ ఆంక్షలు
- భక్తులతో పాటు వన్యప్రాణుల ప్రయోజనాల దృష్ట్యా..

7లో

## హిందువులపై దాడులు సరికాదు

- బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల రక్షణ..
- హిందువులందరికీ భద్రత, భద్రతతో పాటు స్థిరత్వం కోసం ప్రార్థిస్తున్నా..
- హిందువులు, క్రైస్తవులను కాపాడవలసిందిగా యువతను కోరిన పవన్
- తక్షణ చర్యలు తీసుకోవాలన్న ఎపి డిప్యూటి సిఎం పవన్



**అమరావతి,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** బంగ్లాదేశ్ పరిస్థితులపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్ నుండి ఇటీవల చిత్రాలు హృదయ విదారకంగా మిగతా 7లో

## ఎవరు బాధ్యత వహిస్తారు?



- హిండెన్ బర్గ్ విడుదల నివేదికపై జెపిసి విచారణ
- విపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 12 :** సెబీ చీఫ్ మాధబి పురి బచ్, ఆమె భర్త వాటాలు కొనుగోలు చేశారంటూ హిండెన్ బర్గ్ విడుదల మిగతా 7లో

## మదనపల్లె కేసు..



- వేగంగా మదనపల్లె కేసు విచారణ
- వైకాపా హయాంలోని అన్ని కుంభకోణాలను బయటపెడతాం..
- ఫైళ్లు దగ్ధం కేసులో ఎంతటి వారున్నా వదిలిపెట్టేది లేదు..
- మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** మదనపల్లె ఫైళ్ల దగ్ధం కేసు విచారణ వేగంగా సాగుతోందని మంత్రి అనగాని మిగతా 7లో

## వైసిపి పాలనలో అక్రమ కేసులు..!



- భద్రతపై రాద్ధాంతం చేస్తున్న మాజీ సిఎం జగన్
- సెక్యూరిటీ లేనిదే ప్రజల్లోకి రాలేక పోతున్న మాజీ సిఎం
- రాజమండ్రి సెంట్రల్ జైలును పరిశీలించిన అనిత
- స్నేహ బ్లాక్‌లో చంద్రబాబును ఉంచిన గది పరిశీలన
- జైలులో అసౌకర్యాలపై ఉద్వేగానికి గురైన హోంమంత్రి

**రాజమండ్రి,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** వైకాపా అధ్యక్షుడు జగన్ సెక్యూరిటీని తాము తగ్గించలేదని.. భద్రత కుదించారంటూ ఆయన అనవసర రంగా రాద్ధాంతం చేస్తున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. 'సెక్యూరిటీ లేకపోతే ప్రజలు దాడి మిగతా 7లో

## మందు ప్రియులకు శుభవార్త



- ఎపిలో క్వార్టర్ మద్యం బాటిల్ ధర రూ.80?
- నూతన మద్యం విధానం రూపొందిస్తున్న ఏపీ ప్రభుత్వం
- ధరలు భారీగా తగ్గించే దిశగా చర్యలు
- ధర తగ్గినా నాణ్యత మాత్రం బాగుండేలా అధికారులు చర్యలు

**అమరావతి, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** నూతన మద్యం విధానం రూపొందిస్తున్న ఏపీ ప్రభుత్వం.. ధరలు భారీగా తగ్గించేదిశగా మిగతా 7లో

## వ్యవసాయాన్ని మనమే కాపాడుకోవాలి

- ఏలూరులో రైతులకు ధాన్యం బకాయిల చెక్కుల పంపిణీ
- రైతులకు రూ.1,674 కోట్ల ధాన్యం బకాయిలు పెట్టిన జగన్
- ఇకనుంచి ధాన్యం కొనుగోళ్లు చేసిన 48 గంటల్లో చెల్లింపులు
- ఏలూరులో రైతులకు బకాయి చెక్కులు అందచేసిన మంత్రి నాదెండ్ల



**ఏలూరు,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏలూరులో రైతులకు ధాన్యం బకాయిల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఏలూరు, అమలాపురంలో రైతులతో మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# అమ్మో! సైబర్ క్రైమ్స్

సైబర్ నేరాలకు,మోసాలకు అడ్డుఆపు లేకుండా పోతోంది.ప్రతిరోజూ కొత్త కొత్త రూపాలలో ఈ నేరాలు వెలుగుచూస్తున్నాయి.పోలీస్ డ్రెస్ వేసుకొని, పోలీస్టేషన్ ఆఫీస్ బ్యాంక్ గ్రౌండ్ లో కూర్చొని పోలీసులమని చెబుతూ నేరగాళ్ళు అమాయకులతో ఆడుకుంటున్నారు.మీమీద చాలా కంప్లైంట్స్ ఉన్నాయని, మీ పేరుతో మొబైల్ నెంబర్ తీసుకున్నట్లు సమాచారం వుందని,ఆ నెంబర్ నుంచి నేరమయమైన కమ్యూనికేషన్ ఉందని,మీ ఆధార్ కార్డుతో బ్యాంక్ అకౌంట్ ఉందని, అందులో కోట్లాదిరూపాయల లావాదేవీలు జరిగాయని, మనీ ల్యాండరింగ్ కేసు బుక్ అయిందని, విదేశాల లావాదేవీలు కూడా జరిగాయని,మీరు వెంటనే ముంబయి పోలీస్ స్టేషన్ కు రావాలని, మిమ్మల్ని అరెస్టు చేయాలని, మీరు మాకు సహకరిస్తే, మిమ్మల్ని ఈ మోసం నుంచి కాపాడుతామని చెబుతూ,అమాయకుల నుంచి బ్యాంక్ వివరాలు, ఆధార్ కార్డు వివ రాలు తీసుకోవడం మొదలైన చర్యలు ఈ నేరగాళ్ళు చేస్తున్నారు.పోలీసులు వేషాలతో,పోలీసులు కార్యాలయం నుంచి మాట్లాడుతున్నట్లుగా వాట్సాప్ లో వీడియో కాల్ లో మాట్లాడుతూ అమాయకులతో ఆడుకుంటున్నారు. పోలీస్ వేషంలో ఉండడంతో, నిజమైన పోలీసులే అను కొని, తమ నిజాయితీని నిరూపించుకొనే దిశగా అమాయకంగా సమాచారం ఇస్తూ సామా న్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, లాటరీ అని,ఇలా ఎన్నో రకాలుగా సైబర్ నేరగాళ్ళు చెలరేగిపోతున్నారు.ఇటువంటి ఫేక్ కాల్స్ ఎదుర్కొంటున్నవాళ్ళలో మేధావులు, చదువుకున్నవాళ్ళు కూడా ఉండడం గమనించదగిన అంశం.జర్నలిస్టులు, డాక్టర్లు ,ప్రొఫెసర్లు, ఇంజనీర్లు, సాఫ్ట్ వేర్ ఉన్నత ఉద్యోగులు కూడా ఉన్నారని తెలుస్తోంది.ప్రజల్లో అవ గాహన కలిపించే దిశగా పోలీసులు,సైబర్ సాంకేతిక నిపుణులు,సంబంధిత వర్గాలు, మేధావులు,సామాజిక బాధ్యత కలిగిన పౌరులు కృషి చేస్తూనే వున్నారు.కమ్యూనికేషన్ రంగం విస్తృతంగా ప్రజలకు చేరుతోంది.దానికి తగ్గట్టుగా విజ్ఞానం, మెలుకువలు పెరగడం లేదన్నది వాస్తవం.దేశంలోనూ,ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రోజూ కొన్ని లక్షల మంది సైబర్ మోసాలకు బలవుతున్నారు.మోసపోతున్నవారిలో నిరక్షరాస్యులే కాదు అక్షరాస్యులు కూడా ఉంటున్నారు.ఆ మధ్య మహారాష్ట్రలో జరిగిన సంఘటన ఈ తీరుకు అద్దం పట్టింది.న్యాయస్థానంలో సూపరింటెండెంటుగా పనిచేసి రిటైరయిన ఓ మహిళ ఏకంగా కోటి రూపాయలకు పైగా పోగొట్టుకుంది.కేవలం సోషల్ మీడియాలో పరిచయాలు,తదనంతర పరిణామాలు ఈ మోసా నికి ఆసరాగా నిలిచాయి.బంగారం బహుమతులుగా అందుకోండని యూకే నుంచి వచ్చిన ఫోన్ కు ఆమె చిక్కుకున్నారు.కస్టమ్స్ పన్ను చెల్లించాలని చెప్పగానే వెంటనే 1.12 కోట్లు ఆమె ట్రాన్స్ఫర్ చేశారు.ఆ తర్వాత ఆ వ్యక్తి నుంచి ఎటువంటి స్పందన లేకపోగా,ఫోన్ కు కూడా అందకుండా ఉన్న పరిస్థితి ఎదురైంది.మోసపోయానని గ్రహించిన తర్వాత ఆ మహిళ పోలీ సులను ఆశ్రయించింది.బహుమతులు వచ్చాయి,పన్ను కట్టాలని ఫోన్ వచ్చినప్పుడే పోలీసులను సంప్రదించి వుంటే?ఆమె నష్టపోయేది కాదు.చేతిలో ఫోన్ ఉంది కదా! అని ముక్కుముఖం తెలి యనివారితో స్నేహం చేయడమే మొదటి తప్పు.మనకు సంబంధించిన సమాచారం అందరితో పంచుకోవడం రెండో తప్పు.బహుమతులకు ఆశపడడం ఇంకో తప్పు.ఇటువంటి ఫోన్స్, మెసేజెస్ వచ్చినప్పుడు ముందుగానే పోలీసుల దృష్టికి తీసుకెళ్ళక పోవడం అంతకు మించిన తప్పు.జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత ఎవరినన్నా ఏమీ ప్రయోజనం లేదు.ఇలా ఎన్నో మోసాలు ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయి.బ్యాంకులు కూడా ఈమెయిల్స్,మెసేజెస్ రూపంలో ప్రతిరోజూ ఖాతాదారులను అప్రమత్తం చేస్తూనే ఉన్నాయి.ఇక లోన్ యాప్ ల దారుణాలు అన్నీ ఇన్నీ కావు.మెసేజెస్ రావడమే ఆలస్యం వెంటనే క్లిక్ చేసి కొంతమంది దొరికిపోతున్నారు.లక్ష పెట్టుబడితో కేవలం 8నెలల్లోనే 4 కోట్లు సొంతం చేసుకోండని కనిపించిన యాప్ ను చూసి వెంటనే డబ్బులు కట్టేసి ఎంతోమంది మోసపోయిన వార్త ఆ మధ్య బయటకు వచ్చింది.ఆన్ లైన్ ట్రేడింగ్ లో ఆ భారీ మోసం జరిగింది.ఈ మోసం విలువ 100కోట్ల పైనేనని ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు.పూర్తిగా దర్యాప్తు జరిగితే మోసాల చిట్టా మరింత బయటప డుతుంది.ఇలాంటి సంస్థలు దేశ వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.మోసపోయాక లక్షలాది మంది రోడ్డు మీదకు వస్తున్నారు.సాధారణంగా ఆన్ లైన్ ట్రేడింగ్ కు సెబీ గుర్తించిన సాంకేతికతను వినియోగించాలి.ప్రజలవ్వేమీ చూసుకోవడం లేదు.మొదటిది అవగాహన లేకపోవడం, రెండోది అత్యాశ.ఫోన్స్ హ్యాక్ చేస్తూ కోట్లాది రూపాయలు కొట్టేసిన ఉదంతాలు కూడా మనం వింటూనే ఉన్నాం.నకిలీ యాప్స్ తో పాటు నకిలీ పేర్లతో సోషల్ మీడియా వేదికలు కూడా నిర్మించి మోసాలకు తెరతీస్తున్నారు.నకిలీ మెయిల్స్ కూడా సృష్టిస్తున్నారు. వాట్సాప్ స్టేటస్ లు చూసి కొందరు మోసపోతున్నారు.ముఖ్యంగా ప్రజల ఆధార్ కార్డు అనేక విభాగాలతో అనుసంధానమై ఉండడం వల్ల కూడా ఇటువంటి నేరాలకు అవకాశం ఇస్తోందనే విమర్శలు కూడా వస్తున్నాయి.ఆధార్ కార్డును కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేయడంపై విమర్శలు పెరుగుతున్నాయి.మొత్తంగా చూస్తే సామాన్యుల రక్షణ ప్రశ్నార్థకమవుతోంది. బ్యాంకుల్లో డబ్బులు ఉంచుకోవాలా? లేదా అనే సందేహాలు కూడా ప్రజల్లో వస్తున్నాయి.ఈ సైబర్ మోసాలు ఇన్నిన్ని కాదయా!అని చెప్పవచ్చు.అన్ని వేళలా అప్రమత్తంగా ఉండడం,అత్యాశకు పోకుండా ఉండడం,అందరినీ నమ్మకుండా ఉండడం,ముందుగానే పోలీసులను,సంబంధిత అధికారులను సంప్రదించడం తప్ప వేరు మార్గాలు లేవు.కోట్లాదిగా పెరిగిపోతున్న నకిలీ సైబర్ వ్యవస్థలను పూర్తిగా నియంత్రించే శక్తి ఏ ప్రభుత్వాలకు ఉండదు.స్వయం నియంత్రణ కూడా అవసరం.

# భగత్ సింగ్



భగత్ సింగ్ ఈ పేరు వింటేనే, ప్రతి భారతీయుడి రోమాలు నిక్కబొడుచుకుంటాయి.. ఒక్కసారి ఆయన ధైర్యసాహసాలని గుర్తుచేసుకుందాం.భగత్ సింగ్ స్వస్థలం లయాల్పూర్ జిల్లాలోని ఖాత్కర్ కళన్ గ్రామం.. ఆయన తల్లిదండ్రులు విద్యావతి, సర్దార్ కిషన్ సింగ్.. భగత్ సింగ్ పుట్టిన సమయంలో, కిషన్ సింగ్ సోదరులందరూ, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడడం వలన, వాళ్ళందరిని జైల్లో పెట్టారు.. ఐతే పిల్లాడు పుట్టీ పుట్టగానే, వాళ్ళందరినీ జైలు నుండి విడుదల చేస్తున్నారనే వార్త తెలిసింది.. తమ కుటుంబానికి అదృష్టం వచ్చింది అని భావించి ఆ పిల్లాడికి భగత్ సింగ్ అని నామకరణం చేశారు.కుటుంబంలో అందరూ, స్వాతంత్ర్య ఉద్యమంలో, చాలా చురుకుగా పాల్గొనే వాళ్ళు కావడంతో చిన్నప్పటినుండే, భగత్ సింగ్ మనసులో బ్రిటీష్ వాళ్ళంటే, వ్యతిరేక భావం కలిగింది.. ఒకసారి వాళ్ళ నాన్న, బాబాయి తో కలిసి, భగత్ సింగ్ అలా బయటకు వెళుతున్నాడు.. ఐతే కొంచెంసేపైన తరువాత భగత్ సింగ్ కనిపించకపోవడం తో, వెనక్కి తిరిగి చూస్తే, అక్కడ మట్టిలో ఒక మొక్క నాటుతూ, భగత్ సింగ్, నాన్న ఈ మొక్క నుండి తుపాకులు వస్తాయి, వాటితో ఆ బ్రిటీష్ వాళ్ళని పారద్రోలచ్చు అని ఆవేశంగా చెప్పాడు.. అది చూసి వాళ్ళిద్దరూ ఆశ్చర్యపోయారు.ఆయన 12యేళ్ళ వయసులో ఉన్నప్పుడు జలియన్ వాలాబాగ్ దుర్ఘటన జరిగింది ఆ సంఘటన ఆయన్ని చాలా ప్రభావితం చేసింది.. ఆ ప్రదేశానికి వెళ్ళి భూమిని ముద్దాడి, అక్కడ రక్తం తో తడిసిన మట్టిని ఇంటికి తీసుకు వచ్చారు.. ఈ ఒక్కటి చాలు ఆయన ఎంత దేశ భక్తుడో చెప్పడానికి చిన్నతనంలో, యూరోప్ లో జరిగిన విప్లవ ఉద్యమాల గురించి ఎక్కువగా చదివేవారు.. వాటి వల్ల ఆయన కమ్యూనిజం వైపు ఆకర్షించబడ్డారు.. ఆ కాలంలో ఉన్న అతి కొద్ది మంది మార్క్సిస్ట్ ల్లో, ఆయన ఒకరు..భగత్ సింగ్ లాహోరు లోని డి.ఎ.వి. కళాశాలలో చదువుతున్నప్పుడు, అప్పట్లో స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొంటున్న వాళ్ళు పరిచయమయ్యారు.. వాళ్ళలో ముఖ్యులు, “లాలాలజపతి రాయి”, “రాజ్ బిహారి బోస్”.. మహాత్మా గాంధీ గారు 1921లో సహాయ నిరాకరణోద్యమానికి పిలుపు ఇచ్చారు.. దానికి ప్రతిగా, భగత్ సింగ్ అప్పటివరకు తను చదువుతున్న పాఠశాల మానేసి, లాహోరు లోని, నేషనల్ కాలేజీ లో చేరారు.భగత్ సింగ్ కి గాంధీ అంటే చాలా అభిమానం ఉండేది.. ఆయన ఎప్పటికైనా భారత దేశానికి స్వాతంత్ర్యం సాధిస్తాడని నమ్ముతూ ఉండేవాడు.. అయితే 1922లో చౌరీ చోరా లొ జరిగిన సంఘటనల వలన, ఆయన సహాయ నిరాకరణొద్యమం ఆపేశారు.. దాంతో ఒక్కసారిగా భగత్ సింగ్ నిస్పృహుడయ్యారు.. అదే సమయంలో, పంజాబ్ హిందీ సాహిత్య సమ్మేళనం వాళ్ళు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో, ఆయన ప్రథమ బహుమతి సాధించారు.. అక్కడ పరిచయమయ్యారు భీమ్ సేన్ విద్యాలంకార్(సాహితి సమితి అధ్యక్షులు).కళాశాలలో చదువుతున్న సమయంలో, తెల్లవారికి వ్యతిరేకంగా పనిచేసే చాలా విప్లవకారుల సంస్థల్లో చేరారు.. అలాంటి సమయంలో, విద్యాలంకార్ దగ్గర నుండి పిలుపు వచ్చింది.. దాంతో, “హిందుస్థాన్ రెపబ్లికన్ అసోసియేషన్”లో సభ్యులుగా చేరారు.. భగత్ సింగ్ దాంట్లో చేరిన తరువాత దాని పేరు “హిందుస్థాన్ సోషలిస్ట్ రెపబ్లికన్ అసోసియేషన్” గా పేరు మార్చబడింది.. ఆ సంస్థ సభ్యులలో, ప్రముఖమైన వాళ్ళు, “చంద్రశేఖర ఆజాద్”, “యోగేంద్ర శుక్లా”.. ఈ సంస్థ ఏర్పాటుకి ముఖ్య కారణం రష్యాలోని “బోల్ష్ విక్ విప్లవం”..సంస్థలో చేరిన దగ్గరి నుండి, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పలు ఉద్యమాలు చేశారు. దాంతో బ్రిటీష్ ప్రభుత్వం వాళ్ళందరినీ తీవ్రవాదులు గా ముద్రవేసింది..అది ఫిబ్రవరి, 1928వ సంవత్సరం.. సైమన్ కమీషన్ భారతదేశంలో అడుగుపెట్టింది.. ఆ కమీషన్ ముఖ్యోద్దేశ్యం, ప్రస్తుతం భారతదేశంలో ఉన్న రాజకీయ పరిస్థితుల మీద నివేదిక ఇవ్వడం ఐతే ఆ కమిటీ లో ఒక్క భారతీయుడు కూడా లేడు.. అందుకు వ్యతిరేకంగా, దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లు వెత్తుతున్నాయి. కమిటీ లాహోరులో పర్యటిస్తున్నప్పుడు, లాలాలజపతి రాయ్ దానికి నిరసనగా, ఒక శాంతియుత ప్రదర్శన చేపట్టారు..కానీ పోలీసులు అత్యుత్సాహంతో, దాంట్లో పాల్గొంటున్న వాళ్ళందరి మీద లాఠీ చార్జ్ చేశారు.. ఆ దెబ్బలకి లాలలజపతి రాయ్ చనిపోయారు.. ఈ ఉదంతానికి ప్రత్యక్ష సాక్షైన, భగత్ సింగ్, లజపతి రాయ్ ని చంపిన పోలీస్ అధికారిని చంపుతానని ప్రతిజ్ఞ చేశారు.. తన స్నేహితులైన శివరామ రాజగురు, జై గోపాల్, సుఖదేవ్ థాపర్ తో కలిసి ప్రణాలిక రచించారు..వాళ్ళ పథకం ప్రకారం, జైగోపాల్ ఆ అధికారిని చూసి, భగత్ సింగ్ కి సైగ చేయాలి.. అయితే జైగోపాల్ తప్పిదం వల్ల, అసలు అధికారి బదులు, వేరే వాళ్ళని కాల్చేశాడు భగత్ సింగ్ పోలీస్ అధికారిని చంపిన తరువాత, భగత్ సింగ్ మీద నిఘా ఎక్కువైంది.. దాంతో, తప్పనిసరి పరిస్థితుల్లో, మారువేషంలో సంచరించ సాగాడు..దేశమంతా ఎన్నో ఉద్యమాలు జరుగుతుండడంతో, వాటిని అణచి వేయడానికి, బ్రిటీష్ వారు, ఒక కొత్త చట్టం తీసుకు వచ్చారు.. దాని పేరే, “డిఫెన్స్ ఆఫ్ ఇండియా యాక్ట్”.. ఐతే ఈ చట్టం, అసెంబ్లీలో, ఒక వోటు తేడా తో వీగిపోయింది.. ఐతే దాన్ని ప్రత్యేక చట్టంగా తీసుకు వచ్చారు.. అందుకు ప్రతిగా, భగత్ సింగ్ వాళ్ళు అసెంబ్లీలో బాంబ్ పెట్టాలని అనుకున్నారు..ఏప్రిల్ 8, 1929 న భగత్ సింగ్, బతుకేశ్వర్ దత్ కలిసి, అసెంబ్లీలో పెద్దగా “ఇంక్విలాబ్ జిందాబాద్” అని నినాదాలు చేస్తూ బాంబ్ వేశారు.. ఐతే వాళ్ళకి దాన్ని తయారు చేయడంలో అనుభవం లేకపోవడం వలన, అంతే కాక, దాన్ని అక్కడ ఉన్న సభ్యులకి దూరం గా విసిరి వేయడం వలన, ఎవరికీ ఏమి అవలేదు. బాంబ్ కేసులో, భగత్ సింగ్ ని పోలీసులు అరెస్ట్ చేశారు.. వాళ్ళు దీని మీద విచారణ జరుపుతున్న సమయంలోనే, పోలీసు అధికారిని చంపిన సంగతి కూడా బయటపడింది.. దాంతో, ఆయనతో పాటు ఆయన స్నేహితులైన రాజగురు, సుఖదేవ్ కి కూడా మరణశిక్ష పడింది.కానీ జైల్లో ఉన్నప్పుడు కూడా, భగత్ సింగ్ ఉద్యమాలని చేయడం ఆపలేదు.. బ్రిటీష్ ఖైదీలకి, భారతీయ ఖైదీలకి చూపిస్తున్న అసమానతలని పారద్రోలడానికి, 63 రోజుల పాటు, నిరాహార దీక్ష చేశారు.. దానితో ఆయన పేరు భారత దేశం మొత్తం మారుమ్రోగింది.. (అంతకుముందు వరకూ ఆయన కేవలం పంజాబ్ ప్రాంత వరకు మాత్రమే పరిమితమయ్యారు)చివరికి మార్చ్23, 1931న రాజ గురు, సుఖదేవ్ తో సహా భగత్ సింగ్ ని ఉరి తీశారు. అలా ఒక విప్లవకారుని ప్రాణం అనంత వాయువుల్లో కలిసిపోయింది.

# సేవాభావానికి ప్రతిరూపం నైటింగేల్

అవివాహితలు ఇంటి పనులు, చర్చి పనులే చేయాలనీ ఆంక్షలు విధించ బడిన రోజులవి.స్త్రీలు ఇంటి పట్టునే ఉండాలన్న కట్టుబాట్లను ఆమె ఛేదించింది. ఆ రోజుల్లోనే ఒక విధంగా సంఘం మీద తిరగ బడింది. పేదలకు, అనాథలకు సేవ చేయాలన్న అభిలాషతో, ఇంటా, బయటా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా, లక్ష్య సాధనలో మొక్కవోని ధైర్యాన్ని ప్రదర్శించింది. రోగుల పాలిటి దేవతగా వెలుగొందింది. ఆమే విశ్వ విఖ్యాత ఫ్లోరెన్స్ నైటింగేల్. నైటింగేల్ ఎంతో గొప్పింటి పిల్ల అయినా నర్సుగా సేవలు అందించడానికే నిశ్చయించుకుంది.ఫ్లోరెన్స్ నైటింగేల్ 1820, మే 12న ఇటలీలో జన్మించింది. 1853న లండన్ లోని ఓ స్త్రీల ఆస్పత్రిలో సూపరిండెంట్‌గా చేరిన నైటింగేల్, 1854లో క్రిమియా యుద్ధంలో టర్కీలో గాయపడిన సైనికులకు సేవలు చేయడానికి నర్సుల బృందాన్ని తీసుకొని వెళ్ళింది.“ది లేడీ విత్ ది లాంప్” గా పిలువబడే ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక బ్రిటిష్ నర్సు, సామాజిక సంస్కర్తగా, గణాంక నిపుణురాలిగా, ఆధునిక నర్సింగ్ స్థాపకురాలుగా ప్రసిద్ధి గాంచింది. వైద్య రంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపుకుంటారు. ప్రజల ఆరోగ్య రక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ దినోత్సవం నాడు గుర్తు చేసుకుంటారు. ఆ రోజుల్లో ఆస్పత్రులు అధ్వాన్న స్థితిలో ఉండేవి. శుచి, శుభ్రత, ఏమాత్రం ఉండేవికావు. అయినాకూడా ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సింగు పని చేయడానికే నిర్ణయించుకుంది. తన తల్లి సాహితి ప్రపంచంలో ధ్రువతారగా వెలగాలని కోరినా, ఫ్లోరెన్స్ నైటింగేల్, జర్మనీలో కైసర్ సంస్థను గూర్చి విని, అక్కడే పని చేయాలనీ నిర్ణయించుకుంది. ఇద్దరు బిడ్డల్ని దత్తత తీసుకుని పెంచడం మొదలు పెట్టింది.1852 లో ఐర్లాండ్ వెళ్ళింది. అక్కడి ఆసుపత్రులను చూడగానే వాటిల్లో విప్లవాత్మకమైన మార్పులను తేవాలి అనుకున్నది. 1853 లో సిస్టర్స్ ఆఫ్ చారిటీకి వెళ్ళింది. తిరిగి లండన్ వచ్చి, తన నాయనమ్మకు సేవ చేయడానికి రాగా అక్కడ కలరా వ్యాపించింది. వెంటనే ఆసుపత్రులకు వెళ్లి రోగులకు, పగలు, రాత్రి అనక సేవలందించింది. పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి రోగులకు మంచి ఆహారం అందించింది. 1854-56 లో క్రిమియాలో ఘోర యుద్ధం జరిగింది. ఫ్లోరెన్స్ వచ్చి తోటి నర్సులను కూడగట్టుకొని యుద్ధంలో గాయాలైన సైనికులకు నిరుపమాన సేవలందించింది. ధైర్యం చెప్పింది. సాటి నర్సులు విసుక్కునేవారు. ఏ పని దొరక్క ఈ పనికి వచ్చాం అనేవారు.



కానీ ఎంతో ధనిక కుటుంబం లోనుంచి వచ్చిన ఆమె ఏరి కోరి పనిని ఎంతో శ్రద్ధతో, ఇష్టంతో చేసేది. గుండె నిబ్బరంతో, చిమ్మ చీకట్లో కూడా చిరు దీపం వెంట తీసుకుని వెళ్లి సేవలు చేసేది. అందుకే ఆమె లేడీ విత్ ది లాంప్ గా వాసికెక్కింది. మొదట్లో ఆమెను చూసి అధికారులు జ్వలించి పోయేవారు. తరువాత ఆమె నిరుపమాన సేవకు ముగ్ధులయ్యారు. వారికి రోజూ, రోగులకు కావాల్సిన మందులు పరికరాలను పంపమని అభ్యర్థనలు పంపి, పలుమార్లు స్వంత డబ్బు ఖర్చు పెట్టి అన్ని తెప్పించేది. ఆసుపత్రులలో చోటు సరిపోకపోతే, అధికారులను ఒప్పించి పాత ఇళ్ళను, భవంతులను ఆసుపత్రులుగా మార్చేది. రాత్రులలో రెండు, మూడు గంటలే పడుకుని అహర్నిశలు పని చేసేసరికి ఆమె చిక్కి పోయింది. అయినా రోగులకు ఆమె ఆరాధ్య దైవం. ఆమె నడచిన దారి అతి పవిత్రం. వారు విక్టోరియా రాణి మరణిస్తే ఫ్లోరెన్స్ ను రాణి చేస్తామని” అనేవారట. ఆమె ఎక్కడికి వెళ్ళినా సైనికులు అడవి పూలతో పుష్ప గుచ్చాల నిచ్చేవారట. అది చూసి తోటి డాక్టర్లు, నర్సులు అసూయ చెందేవారట. అయినా ఆమె తన సేవలను మానకుండా చేస్తూండగా ఒకనాడు స్పృహ తప్పి పడిపోయింది. సైనికులకు వచ్చిన జ్వరమే ఆమెకు వచ్చింది. కాసిల్ ఆసుపత్రిలో ఆమెను రోగిగా చేర్చుకున్నారు. ఆమెను చూసి మిగతా రోగులు కన్నీరు కార్చారు. అయినా ఆరోగ్యం మెరుగు పడగానే, తిరిగి క్రిమియా, స్కుటారి ఆసుపత్రుల మధ్య తిరుగుతూ రోగులకు సేవలందించింది. గ్రంథాలయాలు, చదువుకునే గదులు అందరికి అందుబాటులో ఉండేటట్లు చూసి అక్షరాస్యతను పెంచింది. ఆమె నోట్స్‌ఆన్ హాస్పిటల్స్, నోట్స్ ఆన్ నర్సింగ్, అనే గ్రంథాలను వ్రాయడమే కాకుండా, విక్టోరియా రాణికి, ప్రభుత్వ అధికారులకి హాస్పిటల్స్ బాగు కొరకు అభ్యర్థనలను పంపింది. అప్పటి నుంచే నర్సులకు తప్పనిసరిగా శిక్షణను ఇవ్వడం ప్రారంభమైంది. 1860 జూన్ 24 న నైటింగేల్ ట్రైనింగ్ స్కూల్ ఫర్ నర్సెస్ అనే సంస్థను లండన్ లో స్థాపించారు. ఆమెను’ మదర్ ఆఫ్ మోడరన్ నర్సింగ్’ గా గుర్తించారు.భారత దేశానికి కూడా ఆమె ఇతోధిక సేవలనందించింది. 1859 లో విక్టోరియా రాణి ఆరోగ్య సంస్కరణల కొరకు ఒక కమిషన్ ను నియమించింది. చెన్నై నగరపు మేయర్ ఆడ నర్సులకు శిక్షణను ప్రోత్సహించారు. 1859లో ‘నోట్స్ ఆన్ నర్సింగ్’ అనే పుస్తకాన్ని ప్రచురించిన నైటింగేల్, ప్రపంచంలోనే మొదటి నర్సుల శిక్షణ కాలేజీని కూడా స్థాపించింది. నైటింగేల్ సేవలను గుర్తించిన ‘ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్’ సంస్థ 1965 నుండి నైటింగేల్ పుట్టిన రోజైన మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా ప్రకటించారు. నర్సులు దినోత్సవం రోజున, నర్సింగ్ విభాగంలో దేశవ్యాప్తంగా విశేష సేవలందించిన నర్సులకు భారత రాష్ట్రపతి నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులను అందిస్తారు.1910 ఆగస్ట్ 13 లో ఫ్లారెన్స్ మరణించినా, సేవా నిరతిగల ప్రతి నర్సు లోను ఆమె కలకాలం జీవించి ఉంటుంది. 1973లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన ఈ అవార్డులో భాగంగా కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత, స్వచ్ఛంద సంస్థల్లో విశిష్ట సేవలందించిన నర్సులకు ఒక పతకం, ప్రశంసాపత్రం, జ్ఞాపికతో పాటు 50వేల రూపాయిల నగదు బహుమతిని బహుకరిస్తారు.ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అంటారు. అనారోగ్యం బారిన పడి ఆస్పత్రుల్లో చేరిన వారికి సేవలు చేసే చేతులు ఏవైనా ఉంటె అవి సేవామయులైన నర్సుల చేతులే. మానవ సేవే మాధవ సేవ అని తలంచి, మానవ సేవ ద్వారానే తమ జీవితాన్ని సార్థకం చేసుకుంటున్న వారు నర్సులు. అలాంటి నర్సులకే ఆదర్శప్రాయమైన నైటింగేల్ ధన్యురాలు.కరోనా బారిన పడిన బాధితులను కాపాడటానికి ఫ్లోరెన్స్ నైటింగేల్ లు ప్రతి రూపాలుగా వారు చేస్తున్న సేవలు అపూర్వం, అసామాన్యం, అనిర్వచనీయం, అభినందనీయం. కరోనా బాధితులకు నిత్యం సేవలు చేస్తున్న వైద్య సిబ్బందిలో, తమ ప్రాణాలను పణంగా పెట్టి,ప్రధాన పాత్రలు పోషిస్తున్న నర్సుల సేవలను ఎలా మరిచిపోగలం, వారి ఋణం ఎలా తీర్చుకోగలం.

# మంచి గయ్యాళి సూర్యకాంతం

ఏవమ్మా కోడలా – అర్ధరాత్రయినా దీపాలార్పరా– కట్నాలెగ్గొట్టే మీ అయ్య వచ్చి కరెంటు బిల్లు కడతాడా!”“ఇంత కుంభం నా మొహాన కొట్టి నీళ్ళివ్వదు చూడు– డొక్కట్టి చావాలనా నేను చచ్చినా చావను”“నీ అయ్య పదివేలు కట్నం ఇస్తానని మాట ఇచ్చి ఎగ్గొట్టాడు. ఆ మాటంటే తప్పా? ఆ కసితో నన్ను రాసి రంపాన పెడతావా – తిండి పెట్టి – నీళ్ళివ్వకుండా చంపుతావా – అమ్మ కోడలో – హమ్మ కోడలో – నేను గ్లాసుతో నీళ్ళడిగితే చెంబుతో ఇస్తావా”. “50–80” ల మధ్య తెలుగు సినిమాల్లో – కుటుంబ కథా చిత్రాల్లో గయ్యాళి అత్త, చుప్పనాతి ఆడపడుచు పాత్రలు సర్వ సాధారణం. ఆ అత్తగారు, ఆ ఆడపడుచు సూర్యకాంతమ్మే అయి ఉండటం అంత కంటే నిత్య సత్యం. ఎడం చేతి వాటంతో సినిమాలో పాత్రలనూ, సినిమా హాల్లో ప్రేక్షకులనూ దడదడలాడించేసింది సూర్యకాంతం.అసలు ఆ రోజుల్లో – కాదు కాదు – ఇప్పటికీ – ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకి సూర్యకాంతం అనే పేరు పెట్టడానికే భయపడతారు. ఆ పేరు నాది, నాకే సొంతం అన్నట్టుగా – తెలుగు జీవితాల్లో అంతగా చెరగని, స్థిరమైన ముద్ర వేసింది సూర్యకాంతం.అయితే తెర వెనుక – సూర్యకాంతమ్మ గయ్యాళి కాదు. రాకాసి శూర్పణఖ అసలే కాదు. చాలా చాలా చాలా మంచి మనిషి సాధు స్వభావం. దయగల తల్లి. స్నేహశీలి. వృత్తిపరంగా తెర మీద ఎన్ని చుప్పనాతి వేషాలేసినా ఆ రంగులేవీ మనసుకు అంటనీయని ప్రేమమూర్తి.నిజం చెప్పాలంటే సూర్యకాంతమ్మతో నాకు ప్రత్యక్షంగా అంత పరిచయం, స్నేహం లేవు. కానీ పరోక్షంగా మేమంతా ఆవిడ ఆదరాభిమానాలు రుచి చూసిన వాళ్ళమే. బాపు రమణగార్లని ప్రత్యేకమై న గౌరవంతో అభిమానంతో మన్నించే వారు. అయితే ఆవిడతో పని చేసిన ప్రతి ఒక్కరూ ఇలాగే అనుకుంటారేమో కూడా. ఎందుకంటే, తోటి నటీనటుల్ని మాత్రమే కాకుండా నిర్మాత, దర్శకుల దగ్గర్నుంచి లైట్ బాయ్ వరకూ అందర్నీ ఒకే విధంగా ఆప్యాయంగా, మర్యాదగా పలకరించడం ఆవిడ సంస్కారం. ఆవిడ చాలా పై స్థాయి లో ఉన్న వ్యక్తి అన్న భావం ఎదుటివారిలో కలగనీయకుండా సమాన స్థాయిలో స్నేహం చూపించేవారు.చెన్నైలోనే షూటింగు జరిగే రోజుల్లో సూర్యకాంతమ్మ తన మధ్యాహ్న భోజనం తన ఇంటి నుంచే తెప్పించుకునే వారు. ఏడెనిమిది పెద్ద గిన్నెల కారియరు. పప్పు, రెండు కూరలు, రెండు పచ్చళ్ళు, ఊరగాయలు, పులుసులు, గడ్డ పెరుగు అన్నింటితోనూ నిండుగా, బరువుగా ఉండేది ఆ కారియరు. ఆ భోజనం ఆవిడ తినడం తక్కువ. అక్కడ ఉన్నవాళ్ళంద రినీ పేరుపేరునా పిలిచి కూర్చోబెట్టి కొసరి కొసరి వడ్డించి తినిపించేది. “ఇవ్వాళ మేము సూర్యకాంతమ్మగారి కారియరు భోజనం తిన్నాం. నీ కారియరు నువ్వే తిను.” అని రమణగారు నేను పంపించిన కారియరు తిప్పి పంపించేసేవారు. మా పిల్లలకి తూర్పావకాయ– అదే– ఎండావకాయ ఇష్టమని మా కోసం ప్రత్యేకంగా కాకినాడలో పాతిక కాయలతో గుత్తి ఆవకాయ పెట్టించి తెప్పించి ఇచ్చే వారు. మా అబ్బాయి పెళ్లికి ఆవిడని ఆహ్వానించాం. పెళ్ళినాడు రాలేదు గాని మర్నాడు మా ఇంట్లో కొత్త దంపతుల చేత సత్యనారాయణ వ్రతం చేయిస్తుంటే – రాధాకుమారిని వెంట తీసుకుని వచ్చారు. ఇద్దరూ కొత్త దంపతులను ఆశీర్వదించారు. సూర్యకాంతమ్మ నటించిన సినిమాల జాబితా చూశాను. అందులో దాదాపు ఇరవై పాతిక సినిమాలు రమణగారు కథో సంభాషణలో రాసినవి ఉన్నాయి. బాపు రమణలు తీసిన సినిమాల్లో ఆరింటిలో సూర్యకాంతమ్మ నటించారు. ఒక్క “గోరంతదీపం” సినిమా మినహాయించి మిగిలిన అన్నిటిలోనూ ఆవిడవి మంచి పాత్రలే.“బుద్ధిమంతుడు” సినిమాలో – “గవర్నమెంటు డబ్బుతో మీరు అబ్బాయి కి డాక్టరీ చెప్పించగా లేంది ఆస్పత్రి గ్రాంటుతో నేను వడ్డాణం చేయించుకుంటే తప్పొచ్చిందా” అని మొగుడితో వాదించి కళ్ళ నీళ్ళు పెట్టుకునే అమాయకపు ఇల్లాలు. బడి–గుడి ఎన్నికల ప్రచారంలో – బండి మీద ఎక్కి కుడి చేత్తో పెద్ద లౌడ్ స్పీకరు పట్టుకుని ఎడం చేయి విసురుతూ జనాన్ని అదిలిస్తుంది. “ఏమ్రాలో కుర్రాళ్ళూ– అంచేత ఏమిటంటే– మీ అందరి ఓట్లూ మా ఆయనకే వెయ్యాలన్నమాట, మా ఆయనంటే – తెలుసుగా – పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు. అంచేత బడి బడి అని ఆ గోపీ మాటలు విని చెడిపోకండి. మీ ఓట్లన్నీ గుడికే వెయ్యండి. లేకపోతే– తెలుసుగా నా సంగతి – జాగర్త” అని జనాన్ని హడలగొడుతుంది. అక్కడ ఆ పల్లెటూళ్ళో సూర్యకాంతమ్మని చూడటానికే ఆ షూటింగు ఊరేగింపులో చేరిన కుర్రకారంతా ఒకటే నవ్వులు– ఈలలు–గోల.“ముత్యాలముగ్గు” లో – కూతురుని వెంట పెట్టుకుని తీర్థ యాత్రలు చేసి ఇంటికి తిరిగి వస్తుంది. “దేవుడు దేవుడు అని యాత్రలకి వెళ్లానన్న మాటే గాని – ఎక్కడికి వెళ్ళినా ఏ దేవుడిని చూసినా కళ్ళ ముందు మీరే కనిపిస్తుంటే – ఇంక ఆగలేక వచ్చేశాను. మీరే నా దేవుడు – మీరే నా ప్రత్యక్ష దైవం.” అంటూ మంగళసూత్రాలు కళ్ళకద్దుకునే పతివ్రతా శిరోమణి. అంత గొప్ప పతిదేవుడూ ఊళ్ళో వాళ్ళ కాపురాలు కూల్చి డబ్బు సంపాదిస్తున్నా డని తెలిసి భయంకరంగా కాళీ అవతారం ఎత్తుతుంది. “ఈ డబ్బుతోనా నా కూతురుకి పెళ్లి చేశావు, ఈ డబ్బుతోనా మాకు తిండి పెడుతున్నావు. నేనొప్పుకోను నిన్ను చంపి నే చచ్చిపోతా “అంటూ గొప్ప ఇల్లాలితనం చూపించిన మంచి మనిషి.“బాలరాజు కథ” లో – సూర్యకాంతమ్మ పిల్లల కోడి. పదిమంది పిల్లలతో, బక్క మొగుడితో మహాబలిపురం పిక్నిక్ కి వచ్చి ఆడుతూ పాడుతూ పిల్లలతో ఎంజాయ్ చేస్తుంది. హెరీటల్లో, “అమ్మా చూడవే– చెల్లాయి నన్ను ఇడ్లీతో కొట్టింది” – అని ఓ పిల్ల ఫిర్యాదు. “అయితే నువ్వు దాన్ని పచ్చడితో కొట్టు.” అని ఈవిడ సలహా. ఆ పిల్ల కొట్టిన పచ్చడి వచ్చి ఈవిడ మొహానికే తగులుతుంది. ఈ పిల్లల అల్లరీ ఆగమూ భరించలేక హెరీటలు సర్వరు, “అమ్మా, ఇలా అందర్నీ తీసుకురాకపోతే పెద్ద పిల్లల్ని ఇంట్లో ఉంచేసి రావచ్చు కదా” అంటాడు. “ఆ మాత్రం మాకూ తెలుసులేవయ్యా – మహా చెప్పొచ్చావు. సగం మంది పిల్లల్ని ఇంట్లో ఉంచేసే వచ్చాను. నా పిల్లలకి దిష్టి పెట్టకు” అంటుంది సూర్యకాంతం. ఈ మహాబలిపురంలో షూటింగుకు మా ఆరుగురు పిల్లలనీ తీసుకువెళ్ళాం నేనూ, భాగ్యవతీ,(బాపుగారి భార్య) మా పిల్లల్ని చూసి సూర్యకాంతమ్మ, “మీ పిల్లలే ఆరుగురు ఉన్నారు కదా – షూటింగులో వీళ్ళతోనే అడుకునేదాన్ని కదా– వేరే పిల్లల్ని తీసుకురానక్కర్లేకుండా...” అన్నారు నవ్వుతూ రమణగారితో. “ఒకటి రెండు మూడయితే ముద్దు ముద్దు– అంతకు మించిన సంతానమైతే వద్దు వద్దు” అంటూ బాలరాజు పాట పాడుతుంటే తను కూడా పిల్లలతో ఆడీ పాడీ డాన్సులు చేసే సీను రక్తి కట్టించారు సూర్యకాంతమ్మ.“అందాలరాముడు”లో – హీరో నాగేశ్వర రావు. భద్రాచలం యాత్రా స్పెషల్ బోటు లో టిఫిన్ సెక్షన్ పెడుతుంది సూర్యకాంతం. “మా సామాలత్త చాలా మంచిది. బంగారం, సామాలత్తా– అప్పిస్తావా– అరువిస్తావా” అని పక్కన చేరతాడు రాజబాబు, చచ్చినా అరువు ఇవ్వకూడ దని నియమం పెట్టుకున్న సామాలమ్మ – చెవి దగ్గర రాజబాబు ఒకటే రొద పెడుతుంటే విసుగేసి రూపాయి అప్పిస్తుంది. ఆ



రూపాయి బాకీ వసూలు చేసుకోవడానికి రాజ బాబు చేత పప్పు రుబ్బిస్తుంది. “ఏమనుకున్నావో ఈ సామాలమ్మతో బేరం అంటే– నీ ఆటలు నా దగ్గర సాగవు– నా అట్ల కంటే నా తిట్లే బావుంటాయని అందరికీ తెలుసు – జాగర్త” అంటుంది. “సామాలమ్మా– సరంగు నీ భర్త కదా – అతని దగ్గర కూడా డబ్బులు తీసుకుంటావేం?” అని అడిగితే, “భర్త అంటే సంపాదించిన డబ్బు ఇంటో ఇచ్చి పెళ్ళాం పిల్లల్ని పోషించేవాడు భర్త. సంపాదించిం దంతా తాగి తగలేసేవాడు భర్త ఎలా అవుతాడు!” అని తీర్పు చెప్తుంది.సూర్యకాంతమ్మ, సినిమా పాత్రల స్వభావాలను అర్థం చేసుకుని నటించే మంచి నటి మాత్రమే కాదు, నిర్మాతల కష్టసుఖాలను అర్థం చేసుకుని సహకరించే మంచి మనసున్న మనిషి కూడా. సినిమా నిర్మాతగా రమణగారికి ఎదురయ్యే ఆర్థికమైన ఇబ్బందుల్లో అవసరమైనప్పుడు ఆదుకునేది. “రమణయ్య బాబూ, మామిడిపళ్ళు వచ్చాయి. వచ్చి తీసుకువెళ్ళండి.” అని ఫోను చేసేదట. ఈయన అవిడ ఇంటికి వెళ్లి డబ్బు తెచ్చుకునేవారు. అప్పు తీర్చమని ఎప్పుడూ తొందర పెట్టేవారు కాదు. ఎప్పుడు తిరిగి ఇస్తే అప్పుడే తీసుకునేవారు. తను చేసిన సహాయాన్ని గుర్తు పెట్టుకునేవారు కాదు. రమణగారిని అన్నదాతా అనేవారట. “అంతటివాడిని కాదమ్మా” అని రమణ గారు అంటే, “ఎంతవాడివని కాదు నాయనా ఎంత పెట్టావని కాదు లెక్క– ఎంత ప్రేమగా – ఎంత గౌరవంగా పెట్టావన్నదే లెక్క– నేనూ చూస్తున్నాను కదా మీ ప్రేమ, అభిమానం.” అనేవారు. ఒకసారి తీసుకున్న డబ్బు తిరిగి ఇస్తూ – ఇంకా ఇంత ఇవ్వాలి అని లెక్క చెప్తుంటే “మీ దగ్గరే ఉండనీయండి బాబూ, ఆ మాత్రం ఋణానుబంధాలు ఉంటే మంచిదేలే. నేనే వసూలు చేసుకుంటాను లే...” అన్నారట.తను కష్టపడి సంపాదించిన ఆస్తితో ఒక ట్రస్టు పెట్టారు సూర్యకాంతమ్మ. ఆ ట్రస్టు నిర్వహించేందుకు ఆవిడ నియమించిన ట్రస్టీలలో తన కొడుకుతో పాటు రమణ గారు కూడా ఉన్నారు... అంత ప్రేమ, గౌరవం ఆవిడకి ఈయనంటే. సినిమాల్లోనూ, బయటా కూడా మంచి నటి అని, మంచి మనిషి అనీ పేరు సంపాదించారు. గౌరవం పొందారు. సూర్యకాంతమ్మ పుట్టి వంద సంవత్సరా లయిందిట. ఇంకో వంద సంవత్సరాలయి నా ఆవిడ పేరు ప్రతిష్ఠలు స్థిరంగా నిలిచే ఉంటాయి.

# సంచలనం రేపిన ఇద్దరు బాలికల కిడ్నాప్ కేసును ఛేదించిన తూర్పుగోదావరి జిల్లా పోలీసులు



**ముద్దాయిని చెన్నై సమీపంలో రెస్క్యూ చేసి పట్టుకున్న వైనం-ఇద్దరు బాలికలను సురక్షితంగా వారి తల్లికి అప్ప చెప్పారు- ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు-బాలికలు, మహిళలు పట్ల నేరాలకు పాల్పడే వారినిపేక్షించేది లేదు- చట్ట ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయి- తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. కిషోర్**

**రాజమహేంద్రవరం ఆగస్టు 12(ఆంధ్రపత్రిక):** తూర్పుగోదావరి జిల్లాలో గత రెండు రోజుల క్రితం సంచలనం రేపిన ఇద్దరు బాలికల కిడ్నాప్ కేసును ఛేదించిన తూర్పుగోదావరి జిల్లా పోలీసులు త్వరితగతి చ్ఛేదించారు. కేసులో ముద్దాయిని చెన్నై సమీపంలో రెస్క్యూ చేసి పట్టుకున్న ఇద్దరు బాలికలను సురక్షితంగా వారి తల్లికి అప్ప చెప్పారు. అనంతరం ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ దిశా పోలీస్ స్టేషన్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ నర్సింహ కిషోర్ మాట్లాడుతూ బాలికలు, మహిళలు పట్ల నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదనీ, చట్ట ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయనీ హెచ్చరించారు.సోషల్ మీడియా ప్లాట్ఫామ్ అనగా ఇన్స్టాగ్రామ్ వంటి వాటిలో వచ్చేటటువంటి వాటిని చూసి, నమ్మి, ప్రభావితం అయిపోయి జీవితాలను పాడు చేసుకోవద్దని, ముఖ్యంగా బాలికలు వారి తల్లిదండ్రు లు ఈ విషయం లో చాలా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా బాలికలు మహిళల పట్ల నేరాలు చేసే వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయి అని మరొకసారి హెచ్చరిక చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కిడ్నాప్ ఉదాంతాన్ని వివరించారు. వివరాల్లోకి వెళితే...ఒరిస్సా రాష్ట్రం బరంపురంకి చెందిన ఒక ఆమె తన భర్తతో విడిపోయి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడితో కలిసి గత 8 సంవత్సరాలుగా ధవళేశ్వరం గ్రామంలో నివాసం ఉంటూ చిన్న చిన్న పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నది. ఆమె ఇద్దరు కుమార్తెల 1) వయస్సు: 15 సం.లు, 2) వయస్సు: 14 సం.లు, కుమారుడి వయసు 8 సం.లు. కుమార్తెలిద్దరూ కాకినాడలో ఒక హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్నారు. ఈ సంవత్సరం మే నెలలో సెలవుల కారణంగా ధవళేశ్వరం గ్రామంలో తల్లి ఇంటి వద్దకు వచ్చి ఉన్నారు. సుమారు నాలుగు నెలల క్రితం మారోజు వెంకటేష్ అను వ్యక్తి రైల్వేలో టి వి గా పనిచేస్తున్నాను అని చెప్పి వీరు ఉంటున్న ఇంటి పై పోర్షనులో అద్దెకు దిగి నాడు, అతనితో పాటు ఒక 17 సంవత్సరాల అమ్మాయి ఉంది. ఆమెను తన చెల్లి అని అక్కడి వారందరికీ చెప్పేవాడు. ఇరుగు పొరుగు వారితో సఖ్యంగా ఉంటూ, ఆ ఇద్దరు పిల్లలను మచ్చిక చేసుకుని, వారి కుటుంబంతో సన్నిహితంగా ఉన్నాడు. పిల్లల తల్లిని అక్క అని పిలిచేవాడు. ఆమెను, ఆమె పిల్లలను, అలాగే పక్క పోర్షన్ లో నివాసం ఉండే మరొక ఇద్దరు కుర్రవాడు, బాలిక లను తీసుకుని, జూన్ నెలలో అరకు వెళ్లి మూడు రోజులు ఉండి వచ్చారు. అలాగే తిరుపతి వెళ్లి మూడు రోజులు ఉండి, విజయవాడ గుడికి వెళ్లి వచ్చారు. రాజమండ్రి లో షాపింగ్ మాల్ లకు, గోదావరి ఘాట్ లకు, హోటల్ లకు వారిని తీసుకుని వెళ్ళాడు. ఆ విధంగా వారి కుటుంబం తో బాగా సన్నిహితంగా మెలిగాడు. తల్లికి రైల్వే లో ఉద్యోగం ఇప్పిస్తాను అని చెప్పి గత నెల 10వ తేదీ తేదీన ఆమెను ఆమె చిన్న కుమార్తెతో విజయవాడ తీసుకుని వెళ్ళి ఒక లాడ్జిలో ఉంచాడు. ఆమె దగ్గర ఉన్న డబ్బులు తీసుకొని ఆమెకు ఉద్యోగం ఇప్పిస్తాననే నెపంతో అప్పుడప్పుడు రైల్వేస్టేషన్కు తీసుకువెళ్లి అక్కడ సీసీ కెమెరాల ముందు నిలబెట్టి కెమెరా ద్వారా నీకు అటెండెన్స్ తీసుకుంటున్నారు అని చెప్పి నమ్మించాడు. తర్వాత ధవళేశ్వరం వచ్చి ఆమె కుమారుడిని తీసుకుని వెళ్లి ఆమె దగ్గరకు చేర్చాడు. ఆమె చిన్న కుమార్తెను తీసుకుని విజయవాడ నుంచి 21వ తేదీన తేదీన బయలుదేరి ధవళేశ్వరం వచ్చాడు. ఆమె కుమార్తెలు ఇద్దరినీ హాస్టల్ లో దించుతాను అని తల్లికి చెప్పి ఇద్దరు పిల్లలను తల్లితో ఫోన్లో మాట్లాడించి హాస్టల్ కి వెళ్తున్నాము అని చెప్పి 22వ తేదిన ఇద్దరు పిల్లలను తీసుకునివెళ్ళాడు. ఆ తర్వాత కూడా తాను ఒక్కడే విజయవాడ వెళ్లి ఆమెను కలిసి వచ్చాడు. తాను 2023 జూన్ నెలలో తీసుకువచ్చినటువంటి విజయనగరం జిల్లాకు చెందిన బాలికను 28వ తేదీన రాజమహేంద్రవరం బస్టాండ్ లో బస్సు ఎక్కించి విశాఖపట్నం కు పంపించేశాడు. పది రోజుల్లో నేను వచ్చి పెళ్లి చేసుకుంటానని ఆమెతో నమ్మబలికాడు. 28వ తేది నుండి అతని ఫోన్ స్విచ్ ఆఫ్ రాగా, తల్లికి అనుమానం వచ్చి, 29వ తేదీన ధవళేశ్వరం తిరిగి వచ్చి, హాస్టల్ వారితో మాట్లాడగా, తన పిల్లలు హాస్టల్ చేరుకోలేదు అని తెలిసింది. దానితో 30వ తేదిన ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ ఇవ్వగా వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. బాలికల మిస్సింగ్ విషయం తెలిసుకున్న జిల్లా యస్.పి. డి. నరసింహ కిషోర్ ఈ విషయాన్నీ సీరియస్ గా తీసుకుని త్వరితగతిన వారిని కనిపెట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. యస్.పి. గారి ఆదేశాల ప్రకారం, నాలుగు ప్రత్యేక బృందాలు, రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాలకు (విజయవాడ, గుంటూరు, కర్నూలు, నెల్లూరు, హైదరాబాదు మరియు విజయనగరం జిల్లా) పంపడం జరిగింది. అదేవిధంగా రాజమహేంద్రవరం, ధవళేశ్వరం పరిసర ప్రాంతాలలో మూడు బృందాలతో ఎంక్వయిరీ చేయడం జరిగింది. 22 వ తేదీ తర్వాత రాజమహేంద్రవరంలో ఒక హోటల్లో ఒకరోజు, ఆ తర్వాత నెల్లూరులో ఒక హోటల్లో ఒకరోజు పైగా ఆ పిల్లలు మరియు మారోజు వెంకటేష్ ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. 28వ తేదీ సాయంత్రం 7 గంటల తర్వాత నుండి గుంటూరు ప్రాంతంలో అతని ఫోను స్విచ్ ఆఫ్ చేసాడు. దర్యాప్తులోని అంశాల ప్రకారం ఈ కేసును కిడ్నాప్ కేసుగా నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు లోని పురోగతి ఎప్పటికప్పుడు ఆమె తల్లికి తెలియపరుస్తూ ఉండడం జరిగింది. ఆమె కూడా తరచుగా పోలీస్ స్టేషన్కు వచ్చి కనుక్కొని వెళుతూ ఉంది.

జిల్లా ఎస్పీ యొక్క దిశా నిర్దేశాల ప్రకారం రాజమహేంద్రవరం సౌత్ జోన్ డి.యస్.పి. ఎం .అంబికా ప్రసాద్ పర్యవేక్షణలో ధవళేశ్వరం ఇన్స్పెక్టర్ జి.వి.వి.వినయ్ మోహన్, ఎస్ ఐ హరికృష్ణ బృందం ఈ కేసు దర్యాప్తు చేయడం జరిగింది. నూతనంగా ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించినటువంటి టి. గణేష్ కూడా ఈ దర్యాప్తులో పాల్గొనడం జరిగింది.

నిందితుడు మారోజు వెంకటేష్ మరియు ఇద్దరు బాలికల ఫోటోలను అనేక మీడియా గ్రూప్స్ లోనూ మరియు సోషల్ మీడియా గ్రూపుల లో సర్క్యు లేట్ చేయడం జరిగింది. ఆ తర్వాత వచ్చినటువంటి పక్కా సమాచారంతో ప్రత్యేక పోలీసు బృందాన్ని చెన్నై సమీపంలోని కోరుకుపెట్టాయి వద్దకు పంపడం జరిగింది. ఆర్ పి ఎఫ్ పోలీసు వారి సహకారంతో ముద్దాయి మారోజు వెంకటేష్ (29 సం.లు) అతనితో పాటు ఉన్నటువంటి ఇద్దరు బాలికలను ఒక ట్రైన్లో వెళుతుండగా తమిళనాడులోని చెన్నైకు సమీపంలో ఉన్నటువంటి కోరుకుపెట్టాయి వద్ద 11వ సాయంత్రం సమయంలో పట్టుకోవడం జరిగింది. వారిని 12వ తేదీ ఉదయం సమయంలో ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ తీసుకురావడం జరిగింది. వీరిని పట్టుకోవడంలో తూర్పుగోదావరి జిల్లా పోలీసు బృందానికి నెల్లూరు జిల్లా ఎస్పీ గారు వారి సిబ్బంది, తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆర్ పి ఎఫ్ జి ఆర్ పి వారు కూడా సహకారం అందించారు. వారందరికీ కూడా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. నిందితుడు తన నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది. అతను ఈ పిల్లలిద్దరితో "మీ అమ్మ మీ నాన్నను చంపేసిందని, పోలీసు వారు జైలుకి పంపించారని, ఇప్పుడు అప్పుడే జైలు నుండి బయటకు రాదు కాబట్టి నాతోనే ఉండాలని" చెబుతూ లాడ్జి రూములలో వాళ్ళిద్దరికీ వేర్వేరుగా తాళిబొట్టు లాంటిది కట్టి, వీడియో తీసి పెళ్లయినట్లే అని వాళ్లను మభ్య పెట్టాడు. ఆ నెపంతో వాళ్లను లొంగదీసుకుని తనతోనే ఉంచుకొని తిప్పుకున్నాడు. నెల్లూరులో ప్రగతి నగర్ లో ఒక చిన్న ఇల్లు అద్దెకు తీసుకొని వారితో అక్కడ ఉన్నాడు. తన వద్దనే ఉన్నటువంటి ఆ పిల్లల తల్లి సెల్ఫోన్ ద్వారా ఆమె అకౌంట్లో ఉన్న సుమారు రెండు లక్షల రూపాయలు డబ్బులు తన ఎకౌంట్ కు బదిలీ చేసుకొని తీసేసుకున్నాడు. ఈ బాలికలు వారి తల్లి అందరు కూడా ముద్దాయి మాయమాటలు నమ్మారు. అతను ఇన్స్టాగ్రామ్ అకౌంట్లు ఓపెన్ చేసి అందులో అప్లోడ్ చేసినటువంటి రీల్స్ చూసి ప్రభావితమయ్యారు. నిందితుడు మారోజు వెంకటేష్ (29సం.లు), పెదమనపురం, దత్తిరాజేరు మండలం, విజయనగరం జిల్లా, ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి రైల్వే టివి లు క్యారీ చేసేటటువంటి బ్యాగు, రైల్వే టిసి లు ట్రైన్లో టిక్కెట్లు లేని వారికి వ్రాసే రసీదు బుక్కులు, రైల్వే టిసి గా తయారు చేయించుకున్నటువంటి నకిలీ ఐడెంటిటీ కార్డు, మూడు సెల్ ఫోన్లు, ఫిర్యాది అకౌంట్ నుండి తాను తీసుకున్నటువంటి డబ్బులో మిగిలినటువంటి 69,600- రూపాయలు నగదు లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ముద్దాయిపై బి.ఎన్.ఎస్ 2023 చట్టంలోని సెక్షన్లు 137 (2), 143 (5), 144 (1) 64 (1) 64 (2) (m), 65 (l) పోక్సో చట్టంలోని సెక్షన్లు 5 R/w 6 లతో కేసు నమోదు చేయడం జరిగింది. బాలికలు ఇద్దరిని వైద్య పరీక్షల నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. వారి యొక్క సంరక్షణ కోసం జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వారికి తెలియపరచడం జరిగింది. వారి శాఖ వారు కూడా పిల్లలను ఎగ్జామ్ చేయడం జరిగింది. ముద్దాయిని రిమాండ్ రిపోర్టు తో 3వ అడిషినల్ జుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు వారి వద్దకు పంపడం జరుగుతుంది. కోర్టు వారి ఆదేశాల అనంతరం అతనిని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించడం జరుగుతుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తును రాజమహేంద్రవరం మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కె. వెంకటేశ్వరరావుకు ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో మంచి టీం వర్క్ చేసి బాలికలను రెస్క్యూ చేయడం లోను ముద్దాయిని అరెస్టు చేయడంలోనూ కీలకమైన పాత్ర వహించి నటువంటి డి.ఎస్.పి ఎం. అంబికా ప్రసాద్, ఇన్స్పెక్టర్లు జి.వి. వినయ్ మోహన్, టి.గణేష్, బి.సూర్య అప్పారావు, సబ్ ఇన్స్పెక్టర్లు బి. హరిబాబు, టి.క్రాంతి కుమార్, బి.నాగ దుర్గాప్రసాద్, ఎం. అయ్యప్ప రెడ్డి, బి.వినోద్, చావా సురేష్, మరియు ఇతర సిబ్బంది అందరిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించడం వారికి నగదు రివార్డులను అందజేయడం జరిగింది.

# యువత మాధక ద్రవ్యాలు వినియోగం వైపు ప్రభావితులు కావద్దు

## కలెక్టర్ పి. ప్రశాంతి




**రాజమహేంద్రవరం, ఆగస్టు 12(ఆంధ్రపత్రిక):** యువత మాధక ద్రవ్యాలు వినియోగం వైపు ప్రభావితులు కావద్దని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పిలుపునిచ్చారు .సోమవారం రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాలలో ఏర్పాటుచేసిన మాధక ద్రవ్యాలు నియంత్రణ పై అవగాహన సదస్సు కు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తెలిసి గాని, తెలియక గాని మాదకద్రవ్యాల వినియోగం వైపు ప్రభావితులు కావద్దన్నారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సిన యువత మాధక ద్రవ్యాల బారిన పడి జీవితం నాశనం చేసుకోవద్దని, దాని వలన కలిగే దుష్పరిణామాలను ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. దేశవ్యాప్తంగా ఈరోజు అన్ని విద్యాసంస్థల్లో మాధక ద్రవ్యాలు నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా నేడు వ్యవసాయ కళాశాలలో అవగాహన సదస్సును నిరూపించుకుంటున్నామన్నారు. సమాజంలో నేడు సుమారు 70 శాతం మంది ఆల్కహాల్ తీసుకుంటున్నారన్నారు. అలాగే డ్రగ్స్ గంజాయి సింథటిక్ ఇతర మత్తు పదార్థాలను కూడా వినియోగిస్తున్నారని వీటిని అరికట్టే దిశగా మాదకద్రవ్యాల నియంత్రణ పట్ల ప్రజలను చైతన్యం వంతులను చేస్తూ పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాల్ని నిర్వహించడం వలన నివారణ సాధ్యమవుతుందన్నారు. యువత కొత్తదనం పట్ల ఆకర్షితులవుతారని ఒకసారి చేసి చూద్దామనే భావన లో ఉండి ఆ దిశగా ప్రభావితులవుతారన్నారు. ముందుగానే మాదక ద్రవ్యాలు వంటి మత్తు పదార్థాలు వినియోగించడం వలన వచ్చే అనర్థాలను అవగాహన కార్యక్రమాల ద్వారా తెలియజేయాలి అన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం వల్ల నరాలపై ప్రభావం చూపుతుందన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా ఉండడానికి విద్యా ర్థులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన కార్యక్రమం పాల్గొన్న వ్యక్తులు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారి భవిష్యత్తు, ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతుందని నియత్రనే లక్ష్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాధక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు నియంత్రణ దిశగా అలవాటు పడిన వారిని డి - అడిక్షన్ సెంటర్లో నయం చేయాలన్నారు. అప్పుడే మనం కోరుకున్న మాధక ద్రవ్య రహిత ఆంధ్ర ప్రదేశ్, భారతదేశము సాధ్యమవుతారని ఆశా భావం వ్యక్తం చేశారు. సమాజ శ్రేయస్సు కొరకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని, వాటికి దూరంగా ఉంటామని ముక్తకంఠంతో చెప్పి "నశా ముక్త్ భారత్ అభియాన్" క్రింద బోధన బోధ నేతర సిబ్బంది, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే ఎల్.శివజ్యోతి, ఐసిడిఎస్ పిడి కే విజయలక్ష్మి, ఏపీఎస్పి సి ఆర్ మెంబర్ టి. ఆదిలక్ష్మి, విజిలెన్స్ అదనపు ఎస్పీ సోమ శేఖర్, డి సి పి ఓ రాజ్ కుమార్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. డి. శ్రీనివాస్,బోధన బాదనేత్ర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగిరిపల్లి బస్టాండ్‌కు వీధి దీపాలే శరణ్యమా




**ఆగిరిపల్లి ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి గ్రామంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రతినిత్యము రద్దీగా ఉంటుంది. మండలంలోని అన్ని గ్రామాలకు వెళ్లే బస్సులు, విజయవాడ టు విస్సన్నపేట వెళ్లే బస్సులు,నూజివీడు నుండి శ్రీశైలం, ఎర్రగొండపాలెం వరకు వెళ్లే బస్సులు ప్రతినిత్యం ఇక్కడ ఆగుతుంటాయి. అంత ప్రాముఖ్యత గల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రాత్రిపూట కనీసం ఒక లైటు కూడా వెలగ పోవడంతో ప్రయాణికులు ఆవేదన చెందుతున్నార రాత్రిపూట విద్యార్థిని విద్యార్థులు తమ గ్రామాలకు వెళ్లే టప్పుడు ఇచటనుండే బస్సులు ఎక్కి దిగుతుంటారు ఈ ఎక్కి దిగే సమయంలో కనీసం ఒక లైటు కూడా లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతూ. రాత్రి వేళలో స్ట్రీట్ లైట్స్ మీదే ఆధారపడ వలసి వస్తుందని, ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ కూడా లేకపోవడంతో ఇబ్బంది పడవలసి వస్తుందని వాపోయారు. ఈ విషయమై ఆర్టీసీ డిఎం ను సంప్రదించగా 1 2 రోజులలో బస్టాండులో లైటింగ్ ఉండేలా ఏర్పాటు చేస్తామని, కంట్రోలర్ ను కూడా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

# తహసిల్దార్‌కు వినతి పత్రం



**ఆగిరిపల్లి ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** ఫ్యాప్టో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఆగిరిపల్లి ఫ్యాప్టో మండల శాఖ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో ఎస్టియు సీనియర్ నాయకులు తాడి నరసిం హారావు మాట్లాడుతూ విద్యాశాఖ చేపడుతున్న అసంబద్ధ వర్క్ అడ్జస్ట్మెంట్‌ను తక్షణమే నిలుపుదల చేయాలని కోరారు. యుటిఎఫ్ నాయకులు అజరయ్య మాట్లాడు తూ జీవో నెంబర్ 117 రద్దుచేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వి ఆర్.ఎస్ సురేష్ కుమార్, అంకం వెంకటేశ్వర రావు,మక్కె వేణుగోపాలరావు మరియు మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని ఆగిరిపల్లి తహసిల్దార్ సి ఎన్ వి ప్రసాద్ కు మండల ఫ్యాప్టో నాయకులు వినతిపత్రం అందజేశారు.

# ప్రత్యేక మహిళా జైలిని సందర్శించిన హోం మంత్రి



**రాజమహేంద్రవరం, ఆగస్టు 12(ఆంధ్రపత్రిక):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హోంశాఖామాత్యులు వంగలపూడి అనిత ప్రత్యేక మహిళా కారాగారమును సోమవారం సందర్శించినారు. హోమ్ మంత్రి కి మహిళా కారాగారమునకు రాగానే మహిళా జైలు కానిస్టేబుల్స్ గార్డ్ ఆఫ్ హానర్ స్వీకరించి, వారిని ప్రసంశించారు. అనంతరం హోం మంత్రి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జైళ్ల శాఖాధికారి కుమార్ విశ్వజీత్ లతో కలిసి జైలు మొత్తం తిరిగి చూసినారు. ఖైదీలను పలకరించి వారి క్షేమ సమాచాంములు అడిగి తెలుసుకొనినారు. ఖైదీల యొక్క భోజనం, ఇంటర్వ్యూలు, ఫోను సౌకర్యాల గురించి అడిగి తెలుసుకొనినారు. ఖైదీల భోజనం రుచి చూసి బాగుందని చెపారు.

ఖైదీలకు స్పెషల్ రెమిషన్ జీవో తొందరగా రావటానికి ప్రయత్నిస్తామని హోమ్ మంత్రి చెప్పినారు. జైలునందు బేకరి యూనిట్ తిరిగి చూసినారు. ఇక్కడ చేసిన కేకు మొదలైనవి రుచి చూసి చాలా బాగున్నాయని వారిని ప్రశంసించినారు. సిబ్బందిని కూడా పలుకరించి వారి యొక్క ఫెసిలిటీస్ గురించి అడిగారు. జైలు నందు సానిటరీ నాప్కిన్ మేకింగ్ మెషిన్ యూనిట్ ను ఏర్పాటు చేస్తామని చెప్పియున్నారు. జైలు మొత్తం చాల ఆహ్లాద కరమైన వాతావరణం కలిగి ఉన్నదని, చాలా శుభ్రంగా ఉన్నాదని చెప్పి యున్నారు. మంత్రి తో పాటు ఏపి జైళ్ళ సంస్కరణల మరియు సర్వీసుల విభాగము, జైళ్ల శాఖాధికారి కుమార్ విశ్వజీత్, కోస్తా ఆంధ్ర ప్రాంతము, రాజమహేంద్రవరం జైళ్ల ఉపశాఖాధికారి ఎం. ఆర్. రవికిరణ్,తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు ప్రశాంతి, శాసన సభ్యులుఆదిరెడ్డి శ్రీనివాసు, గోరంట్ల బుచ్చియ్యచౌదరి, తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహా కిషోర్, కేంద్ర కారాగారము పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఏర్పాట్లు గురించి శ్రీ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో గ్రామ సభ





**అయినవిల్లి , ఆగస్టు 12(ఆంధ్రపత్రిక):** శ్రీ అయినవిల్లి వినాయక చవితిమహోత్సవములు-2024 ది.07.09.2024 శనివారం నుండి ది.15.09.2024 ఆదివారం వరకు 9 రోజుల పాటు గణపతి ఉత్సవాలు జరుగుచున్న సందర్భముగా సంప్రదాయ అనుసరం గ్రామ సభ అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయణ రాజు అధ్యక్షతన నిర్వహించుట జరిగినది.ఆలయ పరిసరాలు అన్నీ సుందరముగా తీర్చిదిద్దుటకు గతంలో వలే ఏర్పాట్లు వైభవముగా నిర్వహించాలని అందుకు అవసరమైన విద్యుత్ దీపాలంకరణ, తాజా పూల అలంకరణలు, భజంత్రీ, మేళ తాళాలు ఏర్పాట్లు చేయుటకు ఉత్సవాల చివరి రోజు నిమజ్జన కార్యక్రమం వైభవముగా జరిపించుటకు ముఖ్యముగా సాంప్రదాయబద్ధముగా నిర్వహించబడే సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించాలి అని రెవెన్యూ , పంచాయితీ , పోలీస్ శాఖల వారి సమన్వయంతో నిబంధనలు ప్రకారం 2024-25 బడ్జెట్ నందు ఆమోదించిన ఖర్చులకు లోబడి ఖర్చు చేయుటకు ఏకగ్రీవముగా తీర్మానించడమైనది. భక్తులు సౌకర్యములు కొరకు క్యూ లైన్లు ఏర్పాటు, రహదారికి బైపాస్ రోడ్ ద్వారా వాహనములు మళ్ళించుటకు , వివిధ ప్రాంతములు నుండి అయినవిల్లి వచ్చు భక్తులకు దారిలో ఇబ్బందులు కలగకుండా దారి సూచికలు ఏర్పాటు చేయుటకు, ఉత్సవం 9 రోజులు అర్చకులు నిర్వహించే ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించవలెను అని గ్రామస్తులు అందరూ ఏకగ్రీవముగా ఆమోదించి తీర్మానించినారు. ఈ సమావేశంలో ఈవో సత్యనారాయణ రాజు అయినవిల్లి మండలంలోనిఅన్ని పార్టీల నాయకులు, పెద్దలు అయినవిల్లి గ్రామ పెద్దలు సిబ్బంది పాల్గొన్నారు.

# మొగల్తూరులో ఉపాధ్యాయుల వర్క్ బాయ్ కటు



**మొగల్తూరు,ఆగస్టు 12(ఆంధ్రపత్రిక):** ఫ్యాప్టో పిలుపుమేరకు సోమవారం ప్రభుత్వం తలపెట్టిన ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ బాయ్ కట్ నిర్వహించినట్లు మొగల్తూరు మండల విద్యాశాఖ అధికారి-2 కు వినతి పత్రం ఇచ్చినట్లు మొగల్తూరు ఫ్యాప్టో నాయకులు చింతపల్లి కృష్ణ మోహన్, సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు.ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ చాలా అ సంబద్ధాలతో కూడుకొని ఉన్నదిని .ఉపాధ్యాయ సంఘాలుగా చెప్పినటువంటి ఏ అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ,ఏకపక్షంగా రాష్ట్ర విద్యాశాఖ ఈ ప్రక్రియను (12.8.24) న అత్యవసరంగా చేపడుతున్నందున,దీన్ని నిరసిస్తూ సోమవారం జరిగే కౌన్సిలింగ్ ని అన్ని మండలాల్లో బాయ్ కట్ కు పిలుపునిచ్చారునీ వారు తెలిపారు.. ఇప్పటికైన ఉపాధ్యాయ సంఘాలు చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకొని సర్దుబాటు ప్రక్రియ పూర్తిచేయాలని ఫ్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఉపాధ్యాయ నాయకులు ఎన్. బుజ్జి బాబు, ఎస్.కె.రహీం, ఎస్.కె. జానీ, క్రాంతి పాల్గొన్నారు.

# మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాగిత కృష్ణ ప్రసాద్



**బంటుమిల్లి,ఆగస్టు 12(ఆంధ్రపత్రిక):** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం నాగన్న చెరువు గ్రామంలో మొక్కలు పంపిణీ కార్యక్రమంలో పాల్గున్నా పెడన నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్థులతో పాటు పలుచోట్ల మొక్కలను మొక్కలు నాటిన కాగిత కృష్ణ ప్రసాద్

ఆంధ్రపత్రిక
జిల్లాలకు విలేఖరులు కావలెను
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన
ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914
విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని నియోజకవర్గాలకు
మరియు మండలాల వారిగా విలేఖర్లు కావలెను.
శ్రీకాకుళం జిల్లా అంతటా మరియు
విజయనగరంలో ఎస్.కోట, జామి,
గజపతినగరం, నెల్లిమర్ల, చీపురుపల్లి, బొబ్బిలి, ఎల్.కోట, రాజాం.
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

# యాచకులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి

## కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, ఆగస్టు 12 (ఆంధ్రప్రత్రిక):** సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న "సపోర్టు ఫర్ మార్జినలైజ్డ్ ఇండివిజువల్స్ ఫర్ లైవ్లీహుడ్ అండ్ ఎంటర్‌ప్రైజ్ " పథకం ద్వారా అట్టడుగు వర్గాల వారైన యాచకులకు మద్దతు తెలపాలని, ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపాలని, కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. యాచక వృత్తిలో నిమగ్నమైన వ్యక్తుల సమగ్ర పునరావాసం కోసం అధికారులు కృషి చేయాలని సూచించారు. భిక్షాటనను నివారించడం అలాంటి వారిని గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో స్రవంతి సమాజంలోకి తిరిగి చేర్చడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

సోమవారం సాయంత్రం వివిధ విభాగాల అధికారులతో తన ఛాంబర్లో కలెక్టర్ సమావేశమయ్యారు. స్మైల్ పథకం తాలూక ప్రయోజనాలు, తద్వారా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. నగర పరిధిలోని యాచకులను గుర్తించాలని, వారిని పునరావస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. వారిని ఆయా ప్రాంతాల్లోని సచివాలయాలకు అనుసంధానం చేయాలని సూచించారు. వారిలో మానసిక స్థైర్యాన్ని నింపి మార్పు తీసుకురావాలని, వారి స్వగ్రామాలకు పంపించాలని చెప్పారు. జిల్లాలో గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థ ద్వారా యాచకులకు మరిన్ని సేవలందించాలని సూచించారు.సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, సీపీవో శ్రీనివాసరావు, డిజేబుల్డ్ ఏడీ మాధవి, యూసీడీ పీడీ ఫణిరాం, డీఎం హెచ్వో జగదీశ్వరరావు, డీపీవో శ్రీనివాసరావు, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 31 వార్డ్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పర్యటన



**విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** స్థానిక దక్షిణ నియోజకవర్గం లో 31 వార్డ్ పరిధిలో కనకల దిబ్బ ప్రాంతం లో శిథిలావస్థలో వున్న భవనంను కూల్చివేస్తున్న నేపథ్యంలో భవనానికి చుట్టు పక్కల ఉన్న వాంబే కాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురైై స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దృష్టికి పలువురు స్థానిక నేతలు తీసుకురాగా, వెనువెంటనే సంఘటన స్థలానికి ఎమ్మెల్యే వంశీ చేరుకొని ప్రజలను సమస్యను అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థలో ఉన్న భవనం కు అనుకొని వున్న ప్రజల సమస్యలను పరిష్కరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు , ప్రజలు పాల్గొన్నారు. అనంతరం 34 వార్డ్ లో జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాగోతి గణేష్ ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం గణేష్ తో కేక్ చేయించి పెళ్లిరోజు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవన నిర్మాణం పనులు 90% పూర్తి



**మొగల్తూరు ఆగస్టు 13(ఆంధ్రపత్రిక):** మొగల్తూరు గ్రామం నెంబర్ వన్ పాఠశాల ఆవరణలో రు 16 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న అంగనవాడి భవన నిర్మాణం పనులు 90 శాతం పూర్తయినట్లు సంబంధిత అధికారులు సోమవారం మా "ఆంధ్ర పత్రిక ప్రతినిధి" కు తెలిపారు. ప్రస్తుతం అంగన్వాడి భవనమునకు రంగులు వేయుట మరియు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయడం వంటి పనులు పూర్తి చేయవలసి ఉందని సంబంధిత పర్యవేక్షణ అధికారి తెలిపారు. అంగన్వాడి కేంద్రం నూతన భవన నిర్మాణ పనులు మొగల్తూరు సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ కొల్లాటి రాజు మరియు అంగనవాడి సూపర్వైజర్ విజయ్ కుమారి మరియు మొగల్తూరు గ్రామపంచాయతీ ఆరో వార్డు సభ్యులు మద్దూరి మాణిక్యం పెద్దిరాజుల పర్యవేక్షణలో అంగన్వాడీ భవన నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేశారు. ఈ భవన నిర్మాణం సైనిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆదేశాల మేరకు త్వరలో సంబంధిత అధికారులు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నానితా ప్రమాణాలతో శరవేగంగా అంగన్వాడి నూతన భవన నిర్మాణం పూర్తి చేయడం పట్ల అంగన్వాడి కేంద్ర పరిధిలో తల్లిదండ్రులు పిల్లలు గ్రామ పెద్దలు సంబంధిత సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# లంకెలపాలెం ఇసుక డిపో తనిఖీ చేసిన కలెక్టర్



**విశాఖపట్టణం, ఆగస్టు 12 (ఆంధ్రప్రత్రిక):** లంకెలపాలెం ఇసుక డిపోను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమల్లోకి తీసుకొచ్చిన నేపథ్యంలో డిపోలో ఇసుక నిల్వలు, విక్రయాలు, రవాణా స్థితిగతులను ఆయన పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ప్రక్రియను అత్యంత పారదర్శంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత ఇసుక నిల్వలు, ఇప్పటి వరకు ఎంత విక్రయం జరిగింది అనే వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అక్కడ ఇసుక కోసం వచ్చిన పలువురితో కలెక్టర్ మాట్లాడారు. ఇసుక రవాణా, ధరలు, విక్రయ ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది సహకారం గురించి ఆరా తీశారు. ఆయన వెంట స్థానిక రెవెన్యూ అధికారులు, మైన్స్ విభాగం అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ఎయిడ్స్ నిర్మూలలపై గోడ పత్రిక ఆవిష్కరణ



**విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** అక్టోబర్ 12వ తేదీ నుంచి అక్టోబర్ 12వరకు "మీ కోసం" కార్యక్రమం ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్ పై నిర్వహించనున్న అవగాహనా కార్యక్రమాలపై సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో గోడపత్రికను విడుదల చేశారు. కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ, ఎయిడ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో భాగస్వామ్యమైన డిఎంహెచ్ఓ డాక్టర్ పి జగదీశ్వర రావు , డిఎల్ ఎటిబి అధికారి డా. పూర్ణేంద్ర బాబు, డిఈఓ ఎల్. చంద్రకళ, డిఆర్డిఎ పీడి ఎం.శోభారాణి, ఐసీడిఎస్ పీడీ జి.జయదేవి, బిసీ సంక్షేమం, సాంఘిక సంక్షేమ శాఖాధికారులు కె.శ్రీదేవి, కె.రామారావు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎడమ చేతి రాత విద్యార్థులు కనుమరుగు



**విశాఖపట్టణం, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** ఈ జనరేషన్ లో ఎడమచేత్తో రాత విద్యార్థులు చాలా అరుదుగా కనిపిస్తారు. గతంలో ఎడమ చేతితో చక్కగా దస్తూరి తో రాస్తూ మంచి అలవాటుగా ఎడమ చేతిరాతను అందు పుచ్చుకున్న గొప్ప వాళ్ళు ఎందరో ఉన్నారు. ఆగస్టు 13వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ఎడమ చేతి వాటం రోజుగా ( లెఫ్ట్ హ్యాండర్స్ డే ) జరుపుకుంటారు. నేనీ రోజు సామాజిక మాధ్య మాలలో ఎడమ చేతివాటం గురించి వ్రాస్తూ ఉంటాను. ఎడమచేతి వాటం ఉన్న వ్యక్తులు ఎదుర్కొనే సమస్యలు ఏమిటి?ఒకసారి మీ రోజు వారి పనులు ఎడమ చేత్తో చేయడానికి ప్రయత్నించండి.మీ చొక్కా బొత్తాలు (బటన్లు) ఒకసారి కేవలం ఎడమ చేత్తో పెట్టుకోండి, తీయండి. పాంట్ జిప్ ఎడమ చేత్తో పైకి లాగండి. జేబులో కలం, చిల్లర ఎడం చేత్తో తీయండి. ఎవరికన్నా ఆ డబ్బులు ఎడమ చేత్తో ఇవ్వండి. ఏటియం లో కార్డు ఎడమ చేత్తా పెట్టి, పిన్ ఎడమ చేత్తో కొట్టండి. ఒంటి కన్నుతో చూడాల్సినపుడు – కెమెరా, సూదిలో దారం, బాణం, తుపాకీ గురి చూడడం – ఏ కన్ను వాడతారు? నేను కుడి కన్ను మూసి ఎడమ కన్నుతో చూస్తాను. సాధారణంగా అందరూ కుడి కన్నుతో చూస్తారు. కెమేరాలు చాలా వరకు కుడి కన్నుతో చూసి కుడి వేలితో షట్టర్ బట్టన్ నొక్కడానికి డిజైన్ చేయబడి ఉంటాయి. అందులో భాగంగా విశాఖ ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రముఖ ఎల్ఐసి ఏజెంట్ బుద్ధ ఓం శివ ఎడమచేతి రాతతో దస్తూరి బాగా వస్తుందని తన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రఖ్యాత క్రికెట్ ప్లేయర్ సచిన్ టెండుల్కర్, దేశ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం కూడా ఎడమ చేతి ఉపయోగించి రాసేవారని ఆయన తెలిపారు.

# క్రీడాకారుడ్ని అభినందించిన దాడి రత్నాకర్



**అనకాపల్లి, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** ఈనెల 24, 25 తేదీల్లో కర్ణాటకలో జరుగు ఐదవ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్షిప్-24 పోటీలకు ఎంపికై హాజరవుతున్న అనకాపల్లి కి చెందిన నానే పెల్లి సంతోష్ క్రీడాకారున్ని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ అభినందించి పోటీలలో విజయం సాధించి అనకాపల్లి కి పేరు తీసుకురావాలని అన్నారు. ఇప్పటివరకు అనకాపల్లి నుంచి ఎంతోమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్నారన్నారు. విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని కృషి చేస్తే ఏషియన్ గేమ్స్, ఒలింపిక్స్ స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. క్రీడల్లో విద్యార్థులు రాణించినట్లయితే ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిలపరశెట్టి బాబి, కరాటే కోచ్ టి ఈశ్వరరావు, పాల్గొన్నారు.

# ముగిసిన బంగారు వరలక్ష్మి కానుక -2 లక్కీ డిప్

## క్రిస్టియన్, ముస్లింలకు వరించిన వరలక్ష్మి రూపులు

### విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు





**గోకవరం, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక) :** ఇంటికి దీపం ఇల్లాలు, స్త్రీ మూర్తులు సంతోషంగా ఉంటే లోకం క్షేమంగా ఉంటుందని, భావించి మహిళలందరిలో హైందవ చైతన్యం తీసుకురావాలనే దృఢ సంకల్పంతో చేపట్టిన బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమానికి కుల మతాలకు అతీతంగా విశేష స్పందన లభించిందని విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సూర్య కళ్యాణ మండపంలో గోకవరం చుట్టు పక్కల సుమారుగా 30 గ్రామాలకు సంబంధించి బంగారు వరలక్ష్మి కానుక -2 లక్కీ డ్రా కార్యక్ర మాన్ని సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని కంబాల శ్రీనివాసరావు ఘనంగా ప్రారంభించి, విజేతలను ప్రకటించారు. ఆయా గ్రామాలకు సంబంధించి లక్కీ డ్రాలో 200 మంది విజేతలుగా నిలిచారు. వారికి 7,500 విలువ చేసే ఒక గ్రాము బంగారు వరలక్ష్మి రూపును ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, రంపచోడవరం, కోరుకొండ,శ్రీ రంగపట్నం, గోకవరం, గోకవరం రూరల్,దేవిపట్నం మండలాలలో గ్రామంలో గత నెల రోజులు నుండి పలు గ్రామాలలో ఉన్న ఆలయంలో రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో సుమారు 17,000 మంది పేర్లు నమోదు చేసుకోగా లక్కీ డ్రా లో 440 మంది విజేతలుగా నిలిచారు. విరందరికి కూడా 7,500 రూపాయల విలువ చేసే ఒక గ్రాము బంగారు వరలక్ష్మి రూపును ఉచితంగా అందజేసామన్నారు . మహిళా భక్తుల్లో హైందవ చైతన్యాన్ని తీసుకురావాలనే సంకల్పంతో ఈబంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమన్ని రూపకల్పన చేయడం జరిగిందనన్నారు. ఈ లక్కీ డ్రా లో క్రిస్టియన్, ముస్లింలు పాల్గొవడం తో వారికీ నేరుగా బంగారు రూపు అందజేసినట్లు తెలిపారు. మొదటి విడతగా రంపచోడవరంలో నిర్వహించిన లక్కీ డ్రాలో ప్రేమ వల్లి అనే క్రిస్టియన్ మహిళకు ఒక గ్రాము బంగారం వరలక్ష్మి రూపు దక్కిందన్నారు . అలాగే నిన్న గోకవరం గ్రామానికి సంబంధించి నిర్వహించిన లక్కీ డ్రా లో ఇద్దరు ముస్లిం మహిళలకు షేక్ నాగూర్ బీబీ, షేక్ కుదన్ బీబీ లకు మతాలకు అతీతంగా వారికి ప్రత్యేకంగా బంగారం వరలక్ష్మి రూపు ను అందజేశామని తెలిపారు. తాను ఏ మంతానికి, కులానికి వ్యతిరేకం కాదని, అందరూ నాకు సమానమేనని కులమతాలు తేడా లేకుండా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. మనల్ని ఏవరైనా మోసం చేసిన, ఎన్ని కష్టాలు వచ్చినా మనం నమ్ముకున్న ధర్మాన్ని ఏప్పటికీ విడిచి పెట్టకూడదని, నమ్ముకున్న ధర్మమే మనల్ని కాపాడుతుందని తెలిపారు. భారతదేశంలో హిందువులు చేసే పూజ యజ్ఞ యాగాదులు కాంతి రూపంలో భగవంతుడు మిమ్మల్ని ఆవహించుకొని ఉంటాడని దివ్యత్వాన్ని అందరు తెలుసుకోవాలని, త్రికరణ శుద్ధిక భగవంతుని మనం నమ్మితే అనుకున్నది తప్పుగా జరుగుతుందని అన్నారు. మనం ఎప్పుడు మంచిగానే ఆలోచించాలన్నారు. భగవంతుడు ఒక్కడేనని, అన్ని మతాల వారిని నేను సమానంగానే చూస్తానని తెలిపారు. హిందూ శాస్త్రంలో ఎన్నో గొప్ప విషయాలు ఉన్నాయని, శాస్త్రీయ, విజ్ఞాన, పుస్తకాలను ఇతర దేశస్థులు దొంగలించి వారు బాగుపడుతున్నారని, మన గొప్పతనాన్ని మనం గ్రహించలేకపోతున్నామని అన్నారు.

హిందూవులపై ఆక్రమాలు ,దాడులు, అన్యాయలు జరిగితే వారికి నేను అండగా ఉంటానని మీరు నా వెనకాల మేము ఉన్నామని నిలబడితే, ఇతర మతాలను గౌరవిస్తూ రాబోయే కాలంలో మన నియోజకవర్గంని అభివృద్ధి పదంలో నా వంతు సహాయ సహకారాలతో ముందుకు తీసుకుని వెళతానని పేర్కొన్నారు. భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నానని, దర్మ కార్యక్రమాలు ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి, అందరి అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం,ఎక్కడైనా మహిళలపై అరాచకాలు జరిగితే, వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

ఈకార్యక్రమంలో గ్రామ పెద్ద దాసరి తమ్మన దొర, ఆచంట రాజు, గండ్రేడి సన్యాసిరావు, గోపిశెట్టి అచ్చరావు, ఉంగరాలు ఆదివిష్ణు, కొరిపల్లి అప్పలస్వామి, కొత్తపల్లి సత్యనారాయణ, చెల్లా రాజ్యలక్ష్మి రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డా వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా సుకేశ్వర విజయ కళ్యాణ్,మామిడి చిన్న పాల్గొన్నారు.

# కూటమి నాయకులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి



**అనకాపల్లి ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** జివిఎంసి 80వ వార్డు కూటమి నాయకుల విస్తృతస్థాయి సమావేశం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.ఎస్.ఎం.కె.జోగినాయుడు ఆఫీసులో ఆయన అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల కూటమి నాయకులందరూ పాల్గొనగా మొన్న జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఎన్నికలలో ఇచ్చిన హామీ బాబు సూపర్ సిక్స్ లో వచ్చే సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు వివరించి మీకు వార్డులలో ఏ సమస్య వచ్చినా మేము ఉన్నామని వాళ్లకు భరోసా ఇచ్చి ఓట్లు వేయమని అడగడం జరిగిందని దాన్ని నమ్మిన ప్రజలు విశ్వాసంతో కూటమి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ సీఎం రమేష్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించిన 80వ వార్డు ప్రజలకు ధన్యవాదములు తెలియజేసుకుంటున్నామని కూటమి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నుండి 80వ వార్డులో వున్న పాత 21,22,23,24,25,26 మునిసిపల్ వార్డులలో ప్రతిరోజు ఉదయం ఏడు గంటలకు రోజుకు ఒక వార్డు చొప్పున విస్తృత పర్యటన చేసి ప్రజా సమస్యలను పరిష్కారం చేసే దిశగా వార్డు పర్యటన చేపట్టబోతున్నామని కూటమి నాయకులు అన్నారు.

ఈ కార్యక్రమంలో 80 వ వార్డు జనసేన అధ్యక్షులు మళ్ళ శ్రీనివాసరావు బిజెపి అధ్యక్షులు మారిశెట్టి భాస్కరరావు పాత మున్సిపల్ వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళి బుద్ధ శ్రీనివాసరావు విల్లూరి రమణబాబు కర్రి మల్లేశ్వరరావు కాండ్రేగుల రాజు బొడ్డేడ శ్రీనివాసరావు దూలం ప్రసాద్ బుద్ధ మహాలక్ష్మి నాయుడు పెంటకోట చంద్రరావు సూరిశెట్టి నూక శివ అప్పారావు బుద్ధ భువనేశ్వరరావు బివిఎస్ అప్పారావు పెంటకోట మధు బాలకృష్ణ అల్ల త్రినాద్ బుద్ధ విశ్వనాధ్ విల్లూరి అప్పలనాయుడు పీలా హరి బొడ్డేడ నూకరాజు ఆడారి గణేష్ దాడి త్రినాద్ మళ్ళ గణేష్ రాపేటి సంతోష్ అంగారపు నాగ శంకర్ బారసాగి నాగేశ్వరరావు కాండ్రేగుల చంద్రరావు అంగుళూరి కౌశిక్ ఆర్ రమణ ఆర్ నాని మైపాలి మణికంఠ మైపాలి గిరీష్ పాల్గొన్నారు.

# స్వాతంత్ర స్ఫూర్తితో బాలల్లో దేశభక్తి భావం పెంపొందాలి



**అచ్యుతాపురం, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** 76వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అచ్యుతాపురం మండలం మోసయ్యపేట గ్రామంలో పిల్లలకు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో లెమన్ స్పూన్ ,మ్యూజికల్ చైర్, ఇన్ అవుట్ వంటి ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.లక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర స్ఫూర్తితో బాలల్లో దేశభక్తి భావం పెంపొందించేందుకు బాలలందరూ నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూళిసిరి, ధూళిపావని ,విఘ్నేశ్వరి ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు రీ ఫ్రెస్ శిక్షణా కార్యక్రమములు



**అయినవిల్లి,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో టి. సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన గ్రామ సర్పంచులకు రి ప్రెషర్ శిక్షణా కార్యక్రమములు ప్రారంభమైనవి. ఈ కార్యక్రమంలో 12 -8 -2024 నుండి 14- 8 -2024 వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగును. శానిటేషన్, వీధిలైట్లు ,సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ,జిపిడి మొదలగు విషయములపై శిక్షణా కార్యక్రమంలో జరుగుతున్నవని ఎంపీడీవో టి. సూర్యనారాయణ మూర్తి తెలిపినారు. ఈ శిక్షణా తరగతులుకు సర్పంచుల సమైక్య అధ్యక్షురాలు వారజయ సావిత్రి, రాష్ట్ర సర్పంచుల సమైక్య కార్యదర్శి సలాది బుచ్చిరాజు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచులకు కార్యదర్శులకు శిక్షణ





**కోరుకొండ, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయ వద్ద కోరుకొండ ఎంపీడీఓ వి.హేమ సుందర్, ఈవో డిఆర్డి బి.మహేశ్వర ప్రతాప్ ఆధ్వర్యంలో 22 గ్రామ పంచాయితీల సర్పంచులు, అన్ని గ్రేడ్ల పంచాయితీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం ఉదయం 10.00 గంటల నుండి ప్రారంభించబడింది. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ విధులు భాద్యతలు, పారిశుధ్యం,ఘన వ్యర్థల నిర్వహణ, చెత్త సేకరణ గ్రామ పంచాయతీల పాత్ర, ఇతర గ్రామ పంచాయతీ పరిపాలన అంశాలపై, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయు విధానం పై అవగాహన కల్పించడం జరిగింది. శిక్షణ కార్యక్రమంలో డ్రగ్స్ రహిత సమాజం ప్రేడ్జ్ ద్వారా అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

మంగళవారం రెండో రోజు కార్యక్రమంలో భాగంగా నరసాపురం ఎస్ డబ్ల్యు పి సి షెడ్ ల వద్ద క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ తెలియజేసియున్నారు. అందరు సర్పంచ్ లు, కార్యదర్శులు, ప్రతీ గ్రామ పంచాయతీ నుండి ముగ్గురు క్లాప్ మిత్రాలు వారి ఆధార్ కార్డు లతో హాజరు కావాల్సిందిగా కోరారు. ఈశిక్షణ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గోకవరం డిపో బస్సుల తీరుతో..

# ప్రయాణీకుల వ్యతిరేకం?



వి.ఆర్.పురం. ముంపుగ్రామాల అవస్థకు తనవంతుగా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఆర్.టి.సి.కూడా పాలు పంచుకొంటుంది. రాష్ట్ర విభజన తరువాత కూన వరం వి.ఆర్.పురం.రేఖపల్లీకి బస్‌లో తిరగడం అంటే లాటరీ అనుకోవచ్చు. రాజమండ్రి నుండి రేఖపల్లి వచ్చి భద్రాచలం వెళ్ళవలసిన బస్సులు కూనవరం వరకు ఆపేసి భద్రాచలం వెళ్లిపోయిన సందర్భంలో కోకొల్లలు. ఒకొక్క డ్రైవర్ కండక్టర్ ఐతే భద్రాచలం నుండి సాయంత్రం 6 గంటలకు బయలుదేరే బస్సు నుంచి ఎనిమిది గంటల వరకు నడిచే బస్సు వరకు కూన వరంలోని ఆపేసి పాసెంజర్లు లేరని ఇద్దరే ఉన్నారని వెళ్ళటం కుదరని డీజిల్ లాస్ అని కుటుంబాలతో ఆడవారితో ఉన్నవారిని కూడా కూనవరంలో ఆపేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అందులో అనుభవం ఉన్నవారు విఆర్ పురం. రేఖపల్లిలో చాలామంది ఉన్నారు. గోదావరి వరదల్లో ఐతే ఆ కారణం చూపించి బస్ ప్రయాణం ఈ గ్రామాలకు గగనమే? ఒకొక్క కండక్టర్ ఐతే భద్రాచలంలో మొదలు ప్రయాణిస్తున్న ప్రతి ఒక్క ప్రయాణికుడి మీద వాళ్ల సొంతం బస్సులో ఉచితంగా తీసుకెళుతున్నట్టు అరుపులు కేకలు వేయడం పరిపాటిగా మారింది. మొన్న ఎవరో ఒక ప్రయాణికుడు వరదలు తగ్గిన తర్వాత రెండుసార్లు బస్ గురించి కండక్టర్‌కి ఫోన్ చేసాడనిఇక్కడ వందమంది ఉన్నట్లు ఎందుకు అన్నిసార్లు ఫోన్ చేశావని ఆ కండక్టర్ ఆ వ్యక్తి మీద కస్సుబుస్సులాడడు. ఆయన వయస్సు 50 పైనే ఉంటాయి. కొందరు ఐతే జీవిత చమరంకంకు వచ్చిన వికృత చేష్టలు చేసే ఘనులు కూడా ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ప్రభుత్వనిదా? వీరి సొంతమా? కొంత మంది బస్ సిబ్బంది ఐతే అక్రమంగా భద్రాచలం నుండి తెలంగాణ మందు అక్రమంగా తీసుకొచ్చేందుకు సహకారాన్ని అందించేవారు ఉన్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ సంస్థలు అధికారులు ఎవరైనా ఏవైనా ప్రజల సేవా కై ఉన్నాయి గాని లాభాసాటి వ్యాపారాని కాదని గత కొన్ని నెలల క్రితమే హైకోర్టు... రాష్ట్ర రవాణా సంస్థ కు అక్షింతలు వేసింది. ఐనా వీరి ఆలోచనలో మార్పు రాదు. గోకవరం ఆర్.టి.సి.డిపోల నుండి వచ్చే బస్‌లకు రూట్ ఏమి చెప్పరా? అంత బస్ రూట్ సిబ్బంది ఇష్టమేనా. బస్ లు బయలుదేరి సమయం కూడా ఒక పద్ధతి ప్రకారం ఉండదు. రేఖ పల్లిలో ఒక బస్ పదిన్నర బస్ పావుగంట ముందే బయలుదేరి కూనవరంలో" టి త్రాగుతారు. రాత్రి భద్రాచలం నుండి రేఖపల్లీ వరకు రావాలిసిన బస్‌లు కూనవరంలో ఆపేయడం డిపో మేనేజర్‌కు తెలియదా తెలిసి నాటకమా? అని ముంపుగ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రజా రవాణా సంస్థ అంటే ప్రజల కు ఉపయోగపడేది కాదా? ఇప్పటికేన గోకవరం బస్ డిపో మేనేజర్ బస్ సిబ్బందిని హెచ్చరించి ముంపుగ్రామాల కు బస్ లు సక్రమంగా తిరిగేటట్టు సిబ్బంది తగు ఆదేశాలు జారీ చేయాలి. ఆర్టీసీ అన్నది ప్రజా రవాణా సంస్థ కానీ కండక్టర్ డ్రైవర్ సొంతది కాదని తెలియజేసి ప్రయాణకులతో స్నేహంగా మెలగాలని సంస్థకు చెడ్డ పేరు తేరాదని సూచించి ప్రయాణికులకు మేలు చేయాలని ముంపు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## నాటక రంగానికి మునగపాక జీవం పోస్తుంది

### స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

**మునగపాక, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):**మునగపాకలో గ్రామీణ యువజన మందిరం 60 వార్షికోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాల నాటకోత్సవంలో భాగంగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటక రంగానికి ఆదరణ తగ్గుతున్న ఈ రోజుల్లో కూడా ఆదరించడం ప్రోత్సహించడం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నా చిన్నప్పటినుండి ఇక్కడ ఈ ప్రాంతంలో నాటకాలను ప్రదర్శిస్తూ వస్తున్నారు అన్నారు. సుమారు 60 సంవత్సరాల నుండి నిర్వహకులతో పాటు నాటకాలు ఆదరిస్తున్న ప్రేక్షకులను కూడా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మళ్ల జయలక్ష్మి, ఎంపిటిసిలు బి.గణేష్, కాండ్రేగుల కిరణ్ కుమార్, దాడి ముసిలి నాయుడు, సూరిసెట్టి రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాటక బృందావన సభ్యులతో పాటు నిత్యం పురాయి పురాణాలను పారాయణం చేస్తున్న తేలు నూకరాజు దంపతులను గ్రామీణ యువజన మందిరం అభినందించింది.

## మద్యం అక్రమ అమ్మకాలతో వ్యక్తి అరెస్ట్



**గోకవరం, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** గోకవరం గ్రామ శివారున అక్రమంగా మద్యం అమ్ముతున్న సీతారామరాజు అనే వ్యక్తిని గోకవరం ఎస్ఐవి నాగ వెంకట పవన్ కుమార్ తనిఖీలు నిర్వహించి అదుపులోకి తీసుకొన్నట్టు తెలిపారు. అతని వద్ద నుండి 48 బ్లూ విస్కీ క్వార్టర్ బాటిల్, 1 రాయల్ స్టాగ్ ఫుల్ బాటిల్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నిందితుని అరెస్టు చేసిన ట్లు వివరించారు. ఈసందర్భంగా ఎస్ఐ పవన్ కుమార్ విడుదల చేసిన ప్రకటనలో ఎవరయినా గోకవరం మండలంలో అక్ర మంగా మద్యం, సారా అమ్మకాలు సాగిం చినా, తయారు చేసినా, పేకాట, గుండాట వంటి జూదములను ఆడినట్లయితే చర్యలు తప్పమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు జరుగు తుంటే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. తనిఖీలు నిర్వహించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని తెలిపారు. నేరాలకు పాల్పడేవారిని ఎవరిని ఉపేక్షించబోమని గోకవరం ఎస్సై పవన్ కుమార్ హెచ్చరించారు.

## కార్పొరేట్ ల్యాబ్స్‌పై ఆకస్మిక తనిఖీలు

### ధరల పట్టిలు బహిర్గతం చేయాలంటూ సూచనలు



**రాజమహేంద్రవరం, ఆగస్టు 11(ఆంధ్రపత్రిక):**మెడికల్ ల్యాబ్స్ తనిఖీల్లో భాగంగా డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ఎం.శ్రీహరి బాబు సోమవారం పలు ల్యాబ్‌లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక దానవైపేటలోని విజయ డయాగ్నో సిస్ ల్యాబ్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రోగులు చేయించుకునే వైద్య పరీక్షలకు నిర్ణయించే ధరలు పట్టిలు బహిర్గతం చేయకపోవడంపై ల్యాబ్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే వైద్య పరీక్షల ధరలు పట్టిని బహిర్గతం చేయా లంటూ సూచించారు, ధరలు పట్టిన బహిర్గతం చేయకపోవడంపై షోకాస్ నోటీస్ కూడా జారీ చేసినట్లు డిప్యూటీ డిఎం హెచ్‌ఓ హరిబాబు తెలియ జేశారు.ఈ తనిఖీల్లో డిప్యూటీ డిఎంహెచ్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసిన అన్నవరం దేవస్థానం ఇన్చార్జి ఈవో డిఎల్ వి.రమేష్ బాబు



**గోకవరం, జగ్గంపేట,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):**రావులమ్మ నగర్‌లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఇన్చార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన, డిఎల్వి రమేష్ బాబు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ డిఎల్వి రమేష్ బాబు ఇంచార్జ్ బాధ్యత స్వీకరించిన తర్వాత జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు ఎమ్మెల్యే నెహ్రూకి అందించారు. ఆయన వెంట దేవస్థానం ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా ఆర్ అండ్ బి ఉద్యోగుల సభ్యత్వ నమోదు



**కాకినాడ, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** కాకినాడ ఆర్అండ్బి శాఖలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఇఏ) ప్రాథమిక సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్బి ఉద్యోగుల నుండి ముందుగా సభ్యత్వాన్ని ఏపీజీఇఏ ఉపా ధ్యక్షుడు సిహెచ్ పాపారావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కాకినాడ ఆర్అండ్బి శాఖలో సభ్యత్వ నమోదు వేగం అయ్యేందుకు సహకరించిన ఆర్అండ్బి ఈఈ రమేష్ కుమార్, కాకినాడ డిఎఓ ఆదినారా యణ మూర్తి, డిప్యూటీ ఎస్ఇ కెవి ప్రసాద్ బాబు, సాంకేతిక సిబ్బంది జిల్లా అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు సహకరించడం పట్ల సభ్యత నమోదు వేగవంతం అవుతున్నట్లు పాపారావు చెప్పారు. కాకినాడ జిల్లా పరిధిలో ఈ సభ్యత్వం నమోదుకు ఉద్యోగులు అత్యంత శ్రద్ధ చూపిస్తున్నట్లు పాపారావు తెలిపారు. ఏపీజిఈఏ అనతి కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మన్ననలను పొంది వారి సమస్యలను పరిష్కారంలో ముందున్నట్లు పాపారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీజీఇఏ జిల్లా సహాధ్యక్షులు జ్యోతుల రాంబాబు, జిల్లా కోశాధికారి దొర, తుని ఆర్అండ్బి సహా అధ్యక్షుడు డి.ప్రభాకర్, ఆర్ అండ్ బి ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు కేబి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ మండల సర్వసభ్య సమావేశం



**మునగపాక,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** మునగపాక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అధ్యక్షతన ప్రారంభమైంది. మెజారిటీ ఎంపీటీసీ హాజరు కాకపోవ డంతో మండల పరిషత్ సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీవో మన్మధురాలు తెలిపారు. 16 మంది ఎంపీటీసీలకు గాను జనసేనకు చెందిన ఐదుగురు ఎంపీటీసీలు హాజరయ్యారు. వైసీపీ నుండి చూచుకొండ ఎంపీటీసీ కాండ్రేగుల కిరణ్ కుమార్ మాత్రమే హాజరయ్యారు.

## సత్య సాయి భజన మండలి 14వ వార్షికోత్సవం

**మునగపాక, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):**సత్య సాయి భజన మండలి 14వ వార్షికోత్సవం ఆదివారం అనగా 18వ తేదీన జరుగుతున్నది అని అనకాపల్లి జిల్లా సత్య సాయి సేవా సంస్థ అధ్యక్షులు కసిరెడ్డి అప్పాలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం, నారాయణ సేవ, బాల వికాస్ పిల్లలకు వేద పఠనం, ప్రసాద వితరణ ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆధ్యాత్మిక సమన్వయ కర్త టీ.అరుణ వ్యవహరిస్తారని తెలిపారు.

### 8నెలల వ్యవదిలో రెండు ఆటోలు

## చోరీ

- పోలీసులకు ఫిర్యాదు దొరకని ఆచూకీ.
- లబోదిబో మంటున్న ఆటోల యజమానులు.

**వేపాడ,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):**మండల కేంద్రం వేపాడలో 8నెలల వ్యవధిలో రెండు ఆటోలు చోరికి గురయ్యాయి.ముందుగా గ్రామానికి చెందిన చీర రామకృష్ణ ఆటో చోరికి గురి కాగా నేటికీ దాని ఆచూకీ లభించలేదు. అలాగే ఇదే గ్రామానికి చెందిన వాకాడ గోవిందకు చెందిన ఏపీ 39టీఏ 1855నెంబరు గల ఆటోని ఈనెల 10న రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా దొంగిలించుకు పోయారు. ఈ రెండు ఆటోల దొంగతనంపై ఆటోల యజమానులు ఫిర్యాదు చేసినప్పటికీ నేటికి వాటి ఆచూకీ లభించలేదు.వల్లంపూడి పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని చెప్పడం మినహా ఒరిగిందేమీ లేదని బాధితులు వాపోతున్నారు.ఆటోల ఆచూకి నేటికీ దొరకక పోవడంతో జీవనోపాదికి ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి ఆటోల దొంగలను పట్టుకొని న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

### గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికలపై

## శిక్షణా కార్యక్రమం

### సర్పంచులు కార్యదర్శులకు ప్రారంభమైన మూడురోజుల శిక్షణ

### శిక్షణ ఇచ్చిన జిల్లా రీసోర్స్ పర్సన్లు



**వేపాడ,ఆగస్టు,12(ఆంధ్రపత్రిక):**మండలంలోని సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమంనకు ఎంపిడిఓ సమావేశ మందిరంలో సోమవారం శ్రీకారం చుట్టారు.స్థానిక ఎంపిడిఒ నిశ్చల,ఈఓపీఆర్డి ఉమా అధ్యక్షతన ఏర్పాటైన ఈ శిక్షణా కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వందే మాతరం గీతాన్ని ఆలపించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా రీసోర్స్ పర్సన్స్ మహమ్మద్ రఫీ,నూరుల్లా ఖాన్, సింగరాయి,రామస్వామిపేట పంచాయితీ కార్యదర్శులు కన్నంనాయుడు,డి.ఎన్.ఎన్. అప్పల నాయుడు తదితరులు పాల్గొని పంచాయతీల నిధులు,విధులు,అధికారాలు,చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై సర్పంచులు,కార్యదర్శులకు విపులంగా వివరించారు.అలాగే అక్టోబర్ 2వ తేది నాటికి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ కోసం డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వెల్లడించారు.

కాగా ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని 29పంచాయతీల నుంచి సర్పంచుల హాజరు తగ్గడమే కాకుండా మధ్యా హ్నం 3గంటలకే సర్పంచులంతా శిక్షణా కార్యక్రమం నుండి జారుకున్నారు. అలాగే ఒకరిద్దరు పంచాయితీ కార్యదర్శులు కూడా బయటకు వెళ్లిపోయారు.

## తెన్నేటి పార్కును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దండి

### - కమిషనర్ కెఎస్.విశ్వనాథన్



**విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):**స్థానిక తెన్నేటిపార్క్‌ను చక్కటి కళాకృతులతో ఆహ్లాదకరముగా తీర్చిదిద్దాలని, విఎంఆర్‌డిఏ కమిషనర్ కెఎస్.విశ్వనాథన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పార్కును సందర్శించిన కమిషనర్ మాట్లాడుతూ, సందర్శకులను ఆకర్షించే విధముగా ఉండాలని, పచ్చదనంతో నింపాలని, ఎక్కడికక్కడ డస్ట్బిన్స్‌ను ఏర్పాటు చేసి చెత్త, చెదారాలని ఎప్పటికప్పుడు తరలించాలని, నడక దారులు గోడలకు అతికించిన పాడైన టైల్స్ను తక్షణమే మార్చేవిధముగా చర్యలు తీసుకోవాలని, గోడలకు చక్కని థీమ్ పెయింటింగ్లు వేయించాలని, పాడైన గార్డెనింగ్ విద్యుత్ దీపాలు, బెంచిలను మార్చి సందర్శకులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. హ్యాండ్ రైలింగ్‌కు జరుగుతున్న మరమత్తు పనులను పరిశీలించేరు. తదుపరి బీచ్ రోడ్లో ఉన్న సీ హ్యారియర్ మ్యూజియంను కుడా సందర్శించిన మెట్రోపాలిటన్ కమిషనర్ అక్కడ ఉన్న అర్టేఫాక్ట్స్‌ను తిలకించి వివరాలను అడిగి తెలుసున్న తరువాత పరిసరాలను పరిశీలించి విద్యుత్ స్తంభాలకు ఉన్న తుప్పును తొలగించి పెయింటింగ్ చేయించాలని, సందర్శకులకు త్రాగునీరు ఏర్పాటుచేసి, మెరుగైన పారిశుద్ధ్యంపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో ప్రధాన ఇంజనీర్ భవానీశంకర్, డివిజినల్ ఫారెస్ట్ అధికారి శాంతి స్వరూప్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు రాజు, రామరాజు, రేంజ్ ఆఫీసర్ శ్యామల, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ మురళి, మోహన రావు, సహాయక ఇంజనీర్ హసీనా బేగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ పరీక్షలను పరిశీలించిన ఎంఈఓలు



**వేపాడ, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):**మండల కేంద్రం వేపాడ శివారు బక్కు నాయుడుపేట గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న సీబీఎస్ఈ పరీక్షలను, ఉపయోగించే ట్యాబ్లను మండల విద్యాశాఖ అధికారులు జి.జగదీశ్వరరావు, పి.బాల భాస్కరరావులు సోమవారం పరిశీలించారు. ట్యాబ్‌లలో ఏదైనా సమస్య ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. అనంతరం కేజీబీవీ, మోడల్ స్కూలను పరిశీలించడం జరిగింది. పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైజూస్ టెక్ టీం సభ్యులు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వీధి రోడ్డులో ఇంటి నిర్మాణంపై ప్రజావేదికలో ఫిర్యాదు

### చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చిన తహశీల్దారు



**వేపాడ, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక)** మండలంలోని బానాది గ్రామంలోని 6వ వార్డులో గల వీధి రోడ్డులో గ్రామానికి చెందిన గుమ్మడి చంద్రరావు తదితరులు రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతున్న విషయమై సోమవారం వేపాడ ప్రజావేదికలో బాధితులు ఫిర్యాదు చేశారు.వీధిలో అడ్డంగా గోడను అక్రమంగా నిర్మించడం వల్ల సుమారు 16కుటుంబాలు రహదారి సౌకర్యం లేకపోవడంతో అను నిత్యం ఇబ్బందులకు గురవుతున్నట్లు బాధితులు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. నిజానికి అది గ్రామ కంఠం స్థలమని ఎవరికీ సొంతం కాదని దీనిపై చర్యలు తీసుకో వాలని బాధిద కుటుంబాల తరుపున ఆ వీధికీ చెందిన కండిపల్లి సతీష్,కండిపల్లి ప్రశాంత్‌లు ప్రజావేదికలో ఇంఛార్జి తహశీల్దారు సన్యాసి నాయుడుకు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన తహశీల్దారు మాట్లడుతూ చర్యలు తీసుకోవడం జరుగుతుందని,పంచాయితీ కార్యదర్శి మూర్తికి వెంటనే ఫోన్ చేసి మంగళవారం ఉదయం వెళ్ళి



తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదిలా వుండగా ఈ అక్రమ నిర్మాణంపై ఇప్పటికే వల్లంపూడి ఎస్సై కోనేటి రాజేష్ కు, పంచాయితీ కార్యదర్శి మూర్తికి, గ్రామ సర్పంచ్ కర్రి యశోదకు ఫిర్యాదు చేసినప్పటికి చర్యలు తీసుకోలేదని బాధి తులు వాపోతున్నారు. అలాగే మండల పంచాయతీ విస్తరణ అధికారికి, ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి దృష్టికి కూడా తీసుకువెళ్ళడం జరిగిందని బాధితులు స్థానిక విలేకరులకు తెలిపారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేద్దాం

### విశాఖ పార్లమెంటరీ బీజేపీ కార్యదర్శి శ్రీరంగం దానేష్



**వేపాడ, ఆగస్టు, 12 (ఆంధ్రపత్రిక):**స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని ఈ నెల 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేద్దామని విశాఖ పార్లమెంటరీ బీజేపీ కార్యదర్శి శ్రీరంగం దానేష్ పిలుపునిచ్చారు.మండల కేంద్రం వేపాడ బీజేపీ కార్యాలయంలో మండల బీజేపీ అద్యక్షుడు లట్టాల పవన్ కుమార్ శర్మ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుకునేలా ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెప రెపలాడించాలన్నారు. అలాగే ఈనెల 14వ తేది వరకూ అన్ని నియోజకవర్గాల్లో తిరంగా యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే అమరవీరులకు నివాళులు అర్పించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ కోట నియోజకవర్గ పార్టీ కో కన్వీనర్ చొక్కాకుల అప్పారావు, స్థానిక బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులలకు స్వాగతం పలికిన
# ఎమ్మెల్యే బొజ్జల



శ్రీకాళహస్తి,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):తిరుపతి పర్యటన సందర్బంగా విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని తిరుపతి విమానాశ్రయం నందు కలిసి ఘనంగా స్వాగతం పలికి, సన్మానించారు.

## దాతల సహకారంతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి
# దేవాలయం నిర్మించడం అభినందనీయం

-ఆలయ నిర్మాణానికి అన్ని విధాలుగా ముందుంటాం...
-ఎమ్మెల్యే బాలయ్య సతీమణి వసుంధర దేవి....



హిందూపురం, ఆగష్టు 12 (ఆంధ్రపత్రిక): పట్టణంలోని గాంధీ సర్కిల్లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమం అనంతరం చిన్నారులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక నృత్యాలును ఆమె తిలకించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణం కోసం పలువురు దాతలు ముందుకొచ్చి వసుంధర దేవి చేతికి విరివిగా చెక్కుల రూపంగా విరాళాలు అందించారు. దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలు కప్పి సన్మానించారు. ప్రతి ఒక్కరు భక్తి భావాలు అలవర్చుకొని సన్మార్గంతో పయనిస్తే అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని వసుంధర దేవి తెలిపారు. పట్టణం నడిబొడ్డున దాతల సహకారంతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మించడం చాలా సంతోషమని త్వర త్వరగా పూర్తి అయ్యి భక్తుల పాలిట కొంగు బంగారం కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు,జెఈ వెంకటస్వామి, రాఘవేంద్ర,డిఈ రమేష్,ఆనంద్, చంద్రమోహన్ యాదవ్, నెట్టప్ప, పరిమళ, భాస్కర్ మంగేష్, కొల్లకుంట అంజినప్పతో పాటు భారీగా పుర ప్రజలు పాల్గొన్నారు.

# డోన్ తహసిల్దార్‌గా నాగమణి



డోన్, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):నంద్యాల జిల్లా డోన్ తహసిల్దారుగా సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. డోన్ తహసిల్దార్‌గా పనిచేస్తున్న మాధవ కృష్ణారెడ్డిని కడప జిల్లాకు బదిలీ చేశారు. అదేవిధంగా గడివేములలో పనిచేస్తున్న నాగమణి డోన్‌కు బదిలీ చేయడంతో సోమవారం పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగమణి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తామని, ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటామని ఆమె తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రెవెన్యూ సదస్సులో రైతుల తమ సమస్యలను వినతి పత్రాలు ద్వారా గ్రామ సభలో తెలుపవచ్చు తెలియజేయవచ్చు అని తాసిల్దార్ నాగమణి వివరించారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన నాగమణికి రెవెన్యూ సిబ్బందితోపాటు వీఆర్వోలు వీఆర్ఏలు అభినందనలు తెలియజేశారు.

## కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని
# అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

-ఆస్తి పన్నుల క్రమబద్ధీకరణ వారోత్సవాలలో
ఎమ్మెల్యే బాలయ్య సతీమణి వసుంధర దేవి




హిందూపురం, ఆగష్టు 12 (ఆంధ్రపత్రిక):నియోజకవర్గంలో త్వరలోనే కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే బాలయ్య సతీమణి వసుంధర దేవి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఆస్తి పన్నుల క్రమబద్ధీకరణ వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఆస్తి పన్నుల క్రమబద్ధీకరణ వారోత్సవాల కార్యక్రమానికి హాజరైన వసుంధర దేవికి మున్సిపల్ సిబ్బంది పూల బొకాయి అందించి స్వాగతం పలికారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆస్తిపన్ను చెల్లించాలంటే ఎన్నో ఇబ్బందులు పడే వారిని ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడంతో సామాన్య ప్రజలు ఆస్తి పన్ను చెల్లించడానికి అవకాశం దక్కిందని నందమూరి వసుంధర దేవి తెలిపారు. హిందూపురం ప్రాంతం ప్రజల కష్టాలను తెలుసుకున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ చూపి ఆస్తిపన్ను చెల్లింపుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. హిందూపురం నియోజకవర్గంలో త్వరలోనే కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పట్టణములో ఇల్లు, ఇతర ఆస్తి ఉండి కూడా పన్నుల చెల్లించడానికి ఇబ్బంది పడినవారు ప్రస్తుతం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవతో పన్నుల చెల్లించడానికి అవకాశం ఏర్పడిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు డిఈ రమేష్, రాఘవేంద్ర,మున్సిపల్ అధికారులు బాలసుబ్రమణ్యం, నాగేంద్రతో పాటు అధికారులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

# బేతంచెర్ల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



బేతంచెర్ల, ఆగష్టు 12 (ఆంధ్రపత్రిక): బేతంచెర్ల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శేషారెడ్డి హైస్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎన్.రవీంద్ర నాయక్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రాజేష్ గారు హాజరై ఉమ్మడిగా ఏఐఎస్ఎఫ్ జండా ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం గా ఆవిర్భవించిందని నాటి నుంచి నేటి వరకు విరోచిత పోరాటాలు నిర్వహించి అనేకమంది విద్యార్థి నాయకులను బలిదానాలు చేసిందని, ప్రస్తుతం దేశంలో నూతన విద్యా విధానం పేరుతో విద్యను పూర్తిగా కాషాయికరణగా మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పడిందని, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ చరిత్రను పాఠ్యాంశాలుగా చేర్చాలని డిమాండ్ చేశారు, జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని తక్షణమే ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, తక్షణమే జీవో నెంబర్ 117కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యల పైన పోరుబాటు సాగించాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించి రాష్ట్ర ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యారంగంలో వస్తున్న మార్పులపై ఎప్పటికప్పుడు స్పందించాలని విద్యార్థుల హక్కుల కోసం ప్రశ్నించడం అలవర్చుకోవాలని దేశ నాయకుల స్ఫూర్తితో ప్రతి ఒక్క విద్యార్థి నడుచుకోవాలని సూచించారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భార్గవ్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ 89వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు, అనంతరం 89వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దస్తగిరి తిరుమలేష్ ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శ్రీకర్ దిలీప్ భాస్కర్ ప్రదీప్ చిన్న అనిల్ ఖాజ మహబూబ్ సురేష్ సూరజ్ మనోజ్ సుదర్శన్ మధుతేజ రాజేష్ మరియు అధిక సంఖ్యలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# పురంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా అభయాన్ కార్యక్రమం



హిందూపురం, ఆగష్టు 12 (ఆంధ్రపత్రిక):భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఊపి ర్యాలీని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర నుండి ప్రారంభించారు. అనంతరం మెయిన్ బజార్ మీదుగా వెళ్లి చిన్న మార్కెట్ పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలు వేసి ర్యాలీని ముగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెరగాలని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా హర్ ఘర్ తిరంగా అభయాన్ కార్యక్రమం నిర్వహించడం ప్రతి ఒక్కరూ ఈనెల 14,15,16వ తేదీల్లో తమ తమ ఇండ్ల మీద జాతీయ జెండాలు ఎగరేయాలని పిలుపునిచ్చారు. దానిని మనం విజయవంతంగా పూర్తి చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,బిజెపి తిరుపతి జిల్లా ఇన్చార్జి పార్థసారథి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్, జిల్లా కార్యదర్శి తిరుమలేష్, ఆదర్శ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మహాలక్ష్మి, అంజన్ రెడ్డి,హర్ ఘర్ తిరంగా జిల్లా కోకన్వీనర్ చంద్ర, చిలుమత్తూరు మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగోపాల్,జిల్లా ఉపాధ్యక్షులు యర్రమంచి మారుతి,శిరీష,జిల్లా కార్యదర్శి సునీల్,కాచర్ల హరీష్,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సంతోష్ రెడ్డి, నాగభూషణం సంగారెడ్డి, నటరాజ్, శివ, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు జయకృష్ణ,ప్రధాన కార్యదర్శి దత్తు,రమేష్,వినయ్, ఉపాధ్యక్షులు ఉష,రవి, కార్తీక్, సూరి, శ్రీనివాసులు, వెంకట్రాం రెడ్డి,సురేష్, అశోక్,ఉదయ్, శ్రీనివాసులు, మూర్తి, చౌడప్ప,పాత లింగ, మనీ,ప్రదీప్,రాజు,కీర్తన్, సుందర్, అఖిల్,రాజశేఖర్, హితేష్,సాయి, నాయకులు, పాల్గొన్నారు.

## గ్రామాల్లో జరగాల్సిన అభివృద్ధి పనులుపై
# అధికారులు దృష్టి పెట్టాలి

- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):గ్రామాల్లో జరగాల్సిన అభివృద్ధి పనులు పై అధికారులు దృష్టి పెట్టాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండల కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో ఉన్న సమస్యలును వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శాఖల వారీగా అధికారులతో గ్రామాలలో జరగాల్సిన అభివృద్ధి కొరకు సూచనలు తెలిపారు. మండలంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు ఆదేశించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొట్టమొదటిగా మండల సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన ఆయనకు ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం
# తహశీల్దార్‌కు వినతి పత్రాలు



తొట్టంబేడు, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా మండలంలోని చిట్టత్తూరు, కాసరం, రౌతు సూరమాల పలు గ్రామాల నుండి భూ సమస్యలు పరిష్కరించాలంటూ తహశీల్దార్ మధుసూదన్ రావుకు వినతి పత్రాలు అందజేశారు. సంబంధిత భూ సమస్యలపై తహశీల్దార్ విఆర్ఓ లతో మీటింగ్ పెట్టుకుని, భూ సమస్యలపై వస్తున్న అర్జీలను క్షేత్రస్థాయిలో వెళ్లి సమగ్ర విచారణ జరిపి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. మండలంలో ఎక్కడ భూ సమస్యలు ఉన్న స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని తెలిపారు. భూ సమస్యలపై వచ్చిన ప్రతి అర్జీ దారుడు తమక జరిగిన అన్యాయం గురించి తహశీల్దార్‌కు వివరంగా వివరించడం జరిగింది.

# దళితులను చీల్చేందుకే వర్గీకరణ నాటకం

- పులి శ్రీకాంత్



శ్రీకాళహస్తి, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక): దళితులను రెండుగా చీల్చి రాజకీయ లబ్ది పొందుందుకే ఎస్సీ వర్గీకరణ నాటకాన్ని ప్రస్తుత రాజకీయ పార్టీలు తెరపైకి తెచ్చాయని దళిత నాయకులు పులి శ్రీకాంత్ పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్లో మాల నేతలు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ మాట్లాడుతూ ... ఎస్సీలను పూర్తిగా అనగదొక్కేందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేపడుతున్నాయన్నారు.

ఈ వర్గీకరణ ద్వారా ఒకటిగా ఉన్న మాల మాదిగలు రెండుగా చీలిపోయే పరిస్థితి ఏర్పడింద న్నారు. వర్గీకరణతో పాటు అత్యంత దారుణమైన క్రిమిలే యర్ విధానాన్ని అవలంబించేందుకు ఇది చాలా దుర్మార్గమైన విధా నం అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎంతోమంది మాల ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఉన్న ఈ అంశంపై ప్రస్తావించకపోవడం దారుణమన్నారు. విభజించు పాలించు రీతిన వ్యవహరిస్తున్న పాలక పక్షాలకు తగిన బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి ఆసన్నమైందన్నారు. ప్రతి ఒక్క మాల జాతికి చెందిన సోదరి సోదరులు వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కూలి రవికుమార్, అల్లం మని, బిఎస్ఎన్ఎల్ నాగరాజు, కోటేశ్వరరావు, డి.సుబ్రహ్మణ్యం, చెంచురాజు, చింతా రాజేంద్ర, కనపర్తి చంద్రశేఖర్, కొప్పల మురళి, కాంగ్రెస్సు,నెలవల ప్రసాద్, పెరిమిడి రఘు, దివాకర్, శివ శంకర్ ప్రసాద్, సుబ్రహ్మణ్యం, ధారా వినోద్ ,నరసింహులు, బోనుపల్లి నాగరాజు, వెంకటరమణయ్య ,గురవయ్య పలువురు పాల్గొన్నారు.

## హమాలీలకు విశ్రాంతి స్థలం
# కేటాయించాలి

-ఎమ్మెల్యే బాలయ్య సతీమణి వసుంధర దేవికి వినతి



హిందూపురం, ఆగష్టు 12 (ఆంధ్రపత్రిక):పట్టణంలోని మున్సిపల్ కూరగాయల మార్కెట్ సముదాయ భవనం సమీపంలో తమకు విశ్రాంతి స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవికి హమాలీలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వసుంధర దేవికి టిడిపి సీనియర్ నాయకుడు జయసింహ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. గత కొన్ని సంవత్సరాల క్రితం పురాతమైన కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న గాంధీ సర్కిల్లో తమకు విశ్రాంతి తీసుకోవడానికి ప్రత్యేకంగా ఒక స్థలం ఉండేది అన్నారు. అయితే కూరగాయల మార్కెట్ నూతన సముదాయ భవనం నిర్మించడంతో తాము ఉన్న స్థలం కూడా మున్సిపాలిటీ వారు మార్కెట్ సముదాయ భవనానికి హద్దులు వేయడం జరిగిందన్నారు. దీంతో గత ఆరు సంవత్సరాలుగా విశ్రాంతి తీసుకోవడానికి స్థలము లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వినతిలో పేర్కొన్నారు. రేయి పగలు తేడా లేకుండా హమాలి పని చేసుకుని కుటుంబ జీవనాల సాగిస్తున్నామని తెలిపారు.నిత్యం పెద్ద పెద్ద దుకాణాలు, బస్సుల వద్ద బియ్యం,రాగుల మూటలు, ఐరన్ స్తంభాలు ఎత్తడం, బస్సుల వద్ద లగేజ్ లోడ్ అన్లోడ్ ఇలాంటి పనులు నిర్వహిస్తుంటామన్నారు. ఆ పనులు చేసే సమయంలో విపరీతంగా సుస్తి ఏర్పడుతుందని తద్వారా కాస్త విశ్రాంతి తీసుకోవడానికి కాస్త స్థలం కావాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలం కేటాయిస్తే అక్కడ విశ్రాంతి తీసుకోవడానికి అవకాశం ఉందని వారు కోరారు. మీ సమస్యను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లి స్థలం కేటాయించే విధంగా కృషి చేస్తానని వసుంధర దేవి హమాలీలతో పేర్కొన్నారు.

దీంతో హమాలీలు హర్షం వ్యక్తం చేస్తూ వసుంధర దేవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు,జెఈ వెంకటస్వామి, రాఘవేంద్ర,డిఈ రమేష్,ఆనంద్, చంద్రమోహన్ యాదవ్, నెట్టప్ప, పరిమళ, భాస్కర్ మంగేష్, కొల్లకుంట అంజినప్పతో పాటు భారీగా పుర ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్
# సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే జయ సూర్యకి వినతి పత్రం అందజేసిన పిడిఎస్‌యు నాయకులు



నందికొట్కూరు, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యకి పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది వినతి పత్రం,సోమవారం అందజేశారు,అనంతరం వారు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థినీ విద్యార్థుల పరిస్థితి దయానకంగా ఉందని గత 10 నెలలుగా మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, శిథిలావస్థలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్‌ల స్థానంలో నూతన భవనాలు నిర్మించి, విద్యార్థుల చదువుకు దోహదం చేయాలని వారు అన్నారు, సంక్షేమ హాస్టల్ లో నివసించే విద్యార్థులు ఎప్పుడు పైనుంచి పెచ్చులు పడతాయో అని భయం భయంగా హాస్టల్లో నివసిస్తున్నారని, వార్డెన్లు కిటికీలు డోర్లు కిటికీలకి మెస్సులు కూడా బిగించకుండా పట్టి పట్టనట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని, జిల్లా ఉన్నతాధికారులు హాస్టల్‌లను సందర్శించకుండా వార్డెన్‌ల నుంచి ముడుపులు తీసుకుంటున్నారే తప్ప హాస్టల్‌లను అప్పుడప్పుడు కూడా పర్యావేక్షించడం లేదని దీనిపైన ఉన్నతాధికారులు స్పందించడం లేదని, ఆరోపించారు. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నారే తప్ప వాటికి సరైన సౌకర్యాలు అందించడంలో ఉన్నతాధికారులు విఫలం అవుతున్నారు,దోమల ద్వారా వ్యాపించే మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థులకు వస్తున్నాయని వారన్నారు,పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదివే సంక్షేమ హాస్టలను సందర్శించకపోవడం సిగ్గుచేటని సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించకపోతే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్, గణేష్,జగదీష్, శివ,సాగర్, శ్యాం నాయక్ పాల్గొన్నారు,

# మదనపల్లె కేసు..

(మొదటిపేజీ తరువాయి)

సత్యప్రసాద్ తెలిపారు. తిరుపతి వకుళామాతను ఆయనతో పాటు మంత్రి గొట్టిపాటి రవికుమార్ దర్శించుకున్నారు. అనంతరం అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. 'పెద్దిరెడ్డి అనుచరుల ఇళ్లలో భూముల అక్రమాలకు సంబంధించి వందల ఫైళ్లు దొరికాయి. మదనపల్లె ఫైళ్లు దగ్ధం కేసులో ఎంతటి వారున్నా వదిలిపెట్టేది లేదు. పెద్దిరెడ్డి బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. ఆ కుటుంబం చేసిన వందల ఎకరాల భూకబ్జాలకు ఆధారాలున్నాయి. తిరుపతి, చిత్తూరు, రాజంపేట నియోజకవర్గంలో బాధితులు అధికంగా ఉన్నారు. వైకాపా హయాంలోని అన్ని కుంభకోణాలను బయటపెడతాం' అని అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# మందు ప్రియులకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటోంది. తక్కువ ధర కేటగిరీలో ప్రముఖ బ్రాండ్ల క్వార్టర్ బాటిల్ను రూ.80 నుంచి రూ.90కే విక్రయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ధర తగ్గినా నాణ్యత మాత్రం బాగుండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. తక్కువ ధర కేటగిరీలో గత ప్రభుత్వం క్వార్టర్ బాటిల్‌కు రూ.200కు విక్రయించింది.అప్పట్లో అధిక ధరలకు మద్యం కొనలేక.. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారు. గత ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రంలో గంజాయి విని యోగం పెరిగిందని అధ్యయంలో తేలినట్లు ప్రభుత్వం చెబుతోంది. అక్టోబర్ నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకు రానున్న ప్రభుత్వం... ఆ మేరకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది.ఇప్పటికే ఆరు రాష్ట్రాల్లో పర్యటించిన అధికారులు.. ఆయా చోట్ల అమలు చేస్తున్న మద్యం విధానాలను అధ్యయనం చేశారు. ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక సమర్పించ నున్నారు. మద్యం కొనగోళ్లపై ఆయా కంపెనీలతో ఎక్సైజ్ శాఖ అధికారులు చర్చించారు. అన్ని రకాల ఎంఎన్సీ బ్రాండ్లకు అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో ప్రముఖ బ్రాండ్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

# గతంలో వినియోగించుకోని నిధులపై చర్చలు

(మొదటిపేజీ తరువాయి)

వినియోగించుకోని నిధులకు సంబంధించిన విషయాలపైనా చర్చలు జరిపారు. ఈ సమావేశంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు.

# టిటిడి కీలక నిర్ణయం

**తిరుమల,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** శ్రీవారి భక్తుల భద్రత దృష్ట్యా తిరుమలకు ద్విచక్ర వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు తితిదే వెల్లడించింది. ఆగస్టు 12 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపింది. ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే రెండు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలను అనుమతించాలని తితిదే నిర్ణయించింది. తితిదే ఫారెస్ట్ డిప్యూటీ కన్జర్వేటర్ తెలిపిన ప్రకారం..ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వన్యప్రాణుల సంతానోత్పత్తి ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. భక్తులతో పాటు వన్యప్రాణుల ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తితిదే తెలిపింది. ఈ మార్పును భక్తులు గమనించి సహకరించాలని కోరింది.

# హిందువులపై దాడులు సరికాదు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయన్నారు. బంగ్లాదేశ్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ప్రదీప్ భౌమిక్‌ను పగటి వెలుగులో క్రూరంగా హ్యాకింగ్ చేయడం నుంచి హిందూ దేవాలయాలను (ఇస్కాన్ / కాళీ మాత దేవాలయం) ధ్వంసం చేయడం వరకు మైనారిటీలను దారుణంగా చంపడం, హిందూ మైనారిటీలపై క్రైస్తవులు, బౌద్ధులపై హింసను లక్ష్యంగా చేసుకోవడం వరకు,అహ్మదీయులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. బంగ్లాదేశ్‌లో తక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలను పునరుద్ధరించాలని తాను భారతదేశంలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌ను కోరుతున్నానన్నారు. బంగ్లాదేశ్‌లోని మైనారిటీలు, హిందువులందరికీ భద్రత, భద్రతతో పాటు స్థిరత్వం కోసం ప్రార్థిస్తున్నాను అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. కాగా.. బంగ్లాదేశ్‌లో హిందువుల ఆలయాలు, ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడిని నిరసిస్తూ ఢాకా, చట్టగ్రాం నగరాలలో వరుసగా రెండోరోజూ వేలాదిమంది హిందువులు ఆందోళనలు నిర్వహించారు. వారికి సంఘీభావంగా వేలాదిమంది ముస్లింలు, విద్యార్థులు ఆందోళనల్లో పాల్గొన్నారు. మైనారిటీలను వేధిస్తున్నవారిపై విచారణ వేగవంతానికి ప్రత్యేక ట్రైబ్యునళ్లను ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో 10 శాతం సీట్లను మైనారిటీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఢాకాలోని షాబాగ్ ప్రాంతంలో నిరసన సందర్భంగా మూడు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించింది. మరోవైపు బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసాత్మక దాడులు పెరగడాన్ని నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. దాడులను ఖండిస్తూ లండన్, వాషింగ్టన్ డీసీ సహా ప్రధాన నగరాలలో ప్రదర్శనలు నిర్వహించారు. లండన్‌లోని పార్లమెంటు భవనం ఎదుట ఆందోళనకారులు బంగ్లాదేశ్ జెండా, చిహ్నాలతో నిరసన తెలిపారు. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వివిధ మానవహక్కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వద్ద కూడా శనివారం ఆందోళన నిర్వహించారు. కాగా, దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్ని బంగ్లాదేశ్ తాత్కాలిక నేత మొహమ్మద్ యూనస్ ఖండించారు. హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులను కాపాడవలసిందిగా యువతను కోరారు.

# ఎవరు బాధ్యత వహిస్తారు?

(మొదటిపేజీ తరువాయి)

చేసిన నివేదికపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో దర్యాప్తు చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. చిన్న రిటైల్ వ్యాపారుల సంపదకు భద్రత కల్పించే బాధ్యతను అప్పగించిన సెక్యూరిటీస్ రెగ్యులేటర్ అయిన సెబీ సమగ్రత ఆ సంస్థ చైర్‌పర్సన్‌పై వచ్చిన ఆరోపణలతో తీవ్రంగా రాజీపడిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. ఆమె వాటాలు కొనుగోలు చేసినట్లు వెల్లడైందని, కానీ ఇప్పటికీ ఆమె రాజీనామా చేయకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని వీడియో ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త ఆరోపణలు వెలుగుచూడటంతో ఈ అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరిస్తోందా? అని ప్రశ్నించారు. అదానీ గ్రూప్‌పై హిండెన్ బర్గ్ నివేదికతో లక్షలాది మంది భారతీయుల పొదుపులు ప్రమాదంలో ఉన్నాయని.. ఈ అంశంపై విచారణ చేపట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆరోపణలు వాస్తవమై? వ్యాపారులు కష్టపడి దాచుకున్న సంపద పోగొట్టుకుంటే ప్రధాన మంత్రా లేదా సెబీ చీఫ్ లేదా అదానీ ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు. ఈ అంశంలో జెపిసి విచారణకు ప్రధాని ఎందుకు వెనకడుగు వేస్తున్నారో స్పష్టమౌతోందని అన్నారు. స్టాక్ మార్కెట్‌లో చిన్న, మధ్యతరగతి పెట్టుబడిదారు లకు భద్రత కల్పించాలంటే జెపిసి విచారణ తప్పనిసరి అని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. భారత రాజ్యాంగ విలువలను పక్కన పెట్టి తన మిత్రులను కాపాడుకునేందుకు ప్రధాని యత్నిస్తుంటారని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. తమ మిత్రులైన కార్పోరేట్ల అవినీతి విధానాలను రక్షించేందుకు, కేవలం కార్పోరేట్ ప్రయోజనాలను కాపాడేందుకు మాత్రమే బిజెపి పనిచేస్తోందని సిపిఐ(ఎం) ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా పేర్కొన్నారు. జెపిసి విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. జెపిసి విచారణ చేపట్టాల్సిందేనని సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

# మెడికో హంతకులను వదిలేది లేదు

**కోల్‌కతా,ఆగస్టు 12 :** పశ్చిమ బెంగాల్ లో జూనియర్ మెడికో మర్డర్ పై ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ స్పందించారు. సోమవారం ఉదయం మృతురాలి ఇంటికెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన మమత.. కేసును వారం రోజుల్లో పరిష్కరి స్తామని చెప్పారు. ఆగస్టు 18 నాటికి పోలీసులు దర్యాప్తు పూర్తి చేయకపోతే సీబీఐకి అప్పగిస్తామని తెలిపారు. కేసులో ఎంతమంది నిందితులున్నా..వారందరినీ ఆదివారంలోగా అరెస్ట్ చేస్తామన్నారు. ఈ కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆమె పోలీసులకు డెడ్ లైన్ విధించారు. మరో వైపు మెడికో మర్డర్ పై ఆందోళనలు మరింత ఉధృతమవుతున్నాయి. ఖీఉకర్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సందీప్ ఘోష్ తన పోస్టుకు రిజైన్ చేశారు. అటు దేశ వ్యాప్తంగా పలు రకాల వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రకటించింది. హాస్పిటల్స్ జూనియర్ డాక్టర్ల భద్రతకు కేంద్రం ప్రోటోకాల్ రిలీజ్ చేయాలని ఫోర్డా డిమాండ్ చేసింది. అటు బాధిత కుటంబానికి పరిహారం చెల్లించాలని ఫోర్డా స్పష్టం చేసింది.

# సుప్రీంలో కవితకు దక్కని ఊరట

**న్యూఢిల్లీ,ఆగస్టు 12 :** సుప్రీంకోర్టులో కవితకు ఊరట దక్కలేదు. ఆమెకు మధ్యతంర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం తిరస్కరించింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టు పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. స్పందన తెలియజేయాలని కేంద్ర ఏజెన్సీలను కోర్టు కోరింది. తదుపరి విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిపింది.సీబీఐ, ఈడీ కేసులలో బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు తీర్పును కవిత సవాల్ చేశారు. మార్చి 15న కవితను ఈడీ అరెస్టు చేయగా.. ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. ఇక కవిత తరుపున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. 5 నెలల నుంచి ఆమె జైల్లో ఉన్నారు. 463 మంది సాక్షులను విచారించామని ధర్మాసనం పేర్కొంది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే కవితకు ట్రయల్ కోర్టు, ఢిల్లీ హై కోర్టు బెయిల్ నిరాకరించాయి. దీంతో ఆమె ఆశలన్నీ సుప్రీంకోర్టు పైనే పెట్టుకున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించాలి

(మొదటిపేజీ తరువాయి)

హయాంలో ఆసుపత్రులను భ్రష్టుపట్టించడంతో ప్రజల్లో ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం సన్నగిల్లిందని బాబు పేర్కొన్నారు. 'దేశంలోనే బెస్ట్ హాస్పిటల్స్‌గా సర్కారు దవాఖానాలను తీర్చిదిద్దండి. వైద్యారోగ్య శాఖలో ఉత్తమ విధానాలు అమలు చేయండి. టెలి మెడిసిన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించండి. గత ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రులను పట్టించుకోలేదు. దీంతో ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లింది. ప్రజలందరికీ మళ్లీ ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించాలి. కిడ్నీ బాధితుల వివరాలు మండలాల వారీగా సేకరించాలి.అన్ని ఆసుపత్రులలో పరిశుభ్రత తప్పని సరి. రోగులకు శుభ్రమైన బెడ్ షీట్లు అందించాలి. మారుమూల ప్రాంతాలకు సైతం మెరుగైన వైద్య సదుపాయం అందాలి. ఫీడర్ అంబులెన్స్‌ల ద్వారా రోగులను తరలించాలి. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. డెంగీ, మలేరియా తదితర వ్యాధులకు అరికట్టే మందులను అందుబాటులో ఉంచుకోవాలి. క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.



ప్రభుత్వాసుపత్రులను ఆదర్శనీయంగా తీర్చిదిద్దాలని బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు. '

రాష్ట్రంలో ఎక్కడా డోలీ మోతలు కనిపించొద్దు. ఫీడర్ అంబులెన్స్‌ల ద్వారా రోగులను తరలించాలి. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి' అని సూచించారు. నకిలీ సదరం ధ్రువపత్రాలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. నకిలీ సదరం సర్టిఫికెట్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 'అంగవైకల్యం ఉన్నవారికి వివిధ రూపాల్లో పింఛన్లు ఇస్తున్నాం. నకిలీ సదరం ధ్రువపత్రాల జారీపై చర్యలు తీసుకోండి. అలాంటి ధ్రువపత్రాలపై పూర్తి సమాచారం సేకరించండి. పంచాయతీ రాజ్ శాఖ సమన్వయంతో నకిలీ పత్రాలు కట్టడి చేయాలి. ప్రతి నియోజకవర్గంలో పీపీపీ విధానంలో ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. ఈ ఆస్పత్రికి ప్రభుత్వమే స్థలం ఇస్తుంది. ప్రభుత్వ, పీపీపీ ఆస్పత్రులను ఒకే గొడుగు కిందకు తెస్తాం. ప్రభుత్వం తరఫున యాప్ రూపొందించాలి. హెల్త్ కార్డుతో ప్రైవేటు ఆస్పత్రిలో చేరిన వ్యక్తి వివరాలు నమోదు చేయాలి. రోగికి అందించే వైద్య సేవలు, మందుల వివరాలు నమోదు కావాలి. కిడ్నీ బాధితుల వివరాలు మండలాల వారీగా సేకరించాలని సీఎం ఆదేశించారు.

# పారిశ్రామికంగా వెనకబడ్డ ఎపి

**- పరిశ్రమలకు కేరాఫ్‌గా ఎపి అభివృద్ధి - పారిశ్రామిక పాలసీపై సిఎం చంద్రబాబు సమీక్ష**



**అమరావతి,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** వైసీపీ పాలనలో పారిశ్రామికంగా రాష్ట్రం ఎంతో వెనకబడిందని సీఎం చంద్రబాబు ఆక్షేపించారు. గత ప్రభుత్వ విధానాలన్ని మార్చి.. పరిశ్రమలకు ఏపీని కేరాఫ్‌గా చేయడమే తమ సంకల్పమని బాబు స్పష్టం చేశారు. సోమవారం ఆయన సచివాలయంలో పారిశ్రామిక పాలసీ రూపకల్పనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో టాప్ 5 రాష్ట్రాలతో పోటీపడేలా కొత్త పారిశ్రామికాభివృద్ధి విధానం ఉండాలని పేర్కొన్నారు. పాలసీ రూపకల్పనలో నీతి ఆయోగ్ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. 15 శాతం ఓవర్ ఆల్ గ్రోత్ రేట్ సాధన లక్ష్యంగా నూతన పాలసీని తయారు చేయాలని దిశా నిర్దేశర చేశారు. 'వైసీపీ పాలనలో ఏపీలో పరిశ్రమలు కునారిల్లే స్థితికి దిగజారాయి. జగన్ సర్కార్ వైఫల్యంతో పరిశ్రమల స్థాపనలో ఏపీకి ఉన్న బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. దాన్ని తిరిగి తీసుకురావాలి. 100 రోజుల్లోగా పారిశ్రామికాభివృద్ధి కోసం ముఖ్య పాలసీలు అమలు చేయాలి. ఈ నెల16న పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహిస్తాం. 2014-19 మధ్య కాలంలో పరిశ్రమల స్థాపనలో ఏపీ ముందంజలో ఉండేది. ప్రభుత్వం కల్పించే వివిధ రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పన, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాల్లో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉండేది. మళ్ళీ అలాంటి పరిస్థితులు కల్పించి పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగే రీతిలో నూతన పారిశ్రామిక విధానాన్ని రూపకల్పన చేయాలి. పీపీపీ, పి-4 విధానాలను నూతన విధానంలో పొందుపర్చాలి. పరిశ్రమల ఏర్పాటుకు అవసమైన అనుమతులు వేగంగా ఇవ్వాలి. అలాంటప్పుడే పరిశ్రమలు త్వరగా ఏర్పాటు అవుతాయి. దేశంలో ఏ రాష్ట్రానికి లేని విధంగా10 ఓడరేవులు,10 విమానాశ్రయాలు, మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు, లాజిస్టిక్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో ఏపీలో అందుబాటులో ఉన్నాయి. వాటన్నింటినీ పూర్తిగా సద్వినియోగం చేసుకుంటే పారిశ్రామికాభివృద్ధిలో దేశంలోనే ఏపీ నంబర్ 1 స్థానంలో నిలుస్తుంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# హసీనాకు ఆశ్రయం సరైనదే

(మొదటిపేజీ తరువాయి)

ఆయన ప్రశంసించారు. ' మనం షేక్ హసీనాకు సాయం చేయకపోతే అది భారతదేశానికే అవమానం అయ్యేది. స్నేహితుడితో మనం చెడుగా ప్రవర్తిస్తే ఎవరూ మనకు మిత్రులు కావాలని కోరుకోరు. షేక్ హసీనా భారతదేశానికి స్నేహితురాలు. భారత్ ఆమెకు సన్నిహి తురాలు. స్నేహితుడు ఇబ్బందుల్లో ఉన్నాడంటే సాయం చేయడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచించకూడదు. భారత ప్రభుత్వం చేసిన పనిని నేను ఒక భారతీయుడిగా అభినందిస్తున్నాను. ఆమెకు భద్రత కల్పించి ఇక్కడికి తీసుకురావడానికి, ఇచ్చాక భద్రత కల్పిస్తూ భారత్ సరైన పని చేసింది' అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఇక పొరుగు దేశంలో అధికార మార్పిడి భారత్‌కు ఏమాత్రం ఆందోళన కలిగించబోదని ఆయన అన్నారు. ఈ మేరకు ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లోని పరిణామాలు భారత్‌తో ఆ దేశ సంబంధాలను ఏవిధంగా ప్రభావితం చేస్తాయని ప్రశ్నించగా.. బంగ్లాదేశ్‌తో భారత్‌కు సహజ సిద్ధమైన స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని అన్నారు. బంగ్లాదేశ్ ప్రజల శ్రేయస్సు భారత్ తొలి లక్ష్యం అని అన్నారు. ప్రాధాన్యత పరంగా చూస్తే దేశం రెండవ స్థానంలో, ఏ రాజకీయ వ్యక్తి అయినా మూడవ స్థానంలో ఉంటారని చెప్పారు. 'మనం ఎలప్పుడూ బంగ్లాదేశ్ ప్రజలతో ఉన్నాం. 1971 యుద్ధం సమయంలో వారితోనే ఉన్నాం. బంగ్లాదేశ్ ప్రజలు కష్ట, సుఖాల్లోనూ వారి వెంటే ఉన్నాం. అక్కడ ఏ ప్రభుత్వం ఉన్నా భారత్‌తో స్నేహపూర్వకంగానే ఉన్నారు. భారత్ కూడా ఆ సంబంధాన్ని మరింతగా దృఢంగా కొనసాగించింది. రాబోయే కాలంలో ఇరు దేశాల మధ్య బంధంలో ఎలాంటి తగ్గుదల ఉండకూదు' అని శశిథరూర్ అభిలాషించారు. ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్‌లో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం విషయంలో భారత్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శశిథరూర్ వ్యాఖ్యానించారు. వ్యక్తిగతంగా మహమ్మద్ యూనస్ తనకు తెలుసునని, అతను అత్యంత గౌరవనీయమైన వ్యక్తి అని మెచ్చుకున్నారు. జమాతే ఇస్లామి లేదా పాకిస్తానీ ఐఎస్ఐ కంటే.. అమెరికాకే ఎక్కువ దగ్గరగా ఉన్నారని భావిస్తున్నట్టు చెప్పారు. ఇక బంగ్లాదేశ్‌లో బలమైన ఉనికి ఉన్న చైనీయులు ఈ పరిణామంతో మరింత విస్తరించడానికి ఒక అవకాశంగా భావించవచ్చునని విశ్లేషించారు. ఇక మధ్యంతర ప్రభుత్వ కూర్పు ఎలాంటి ఆందోళనలు లేవని అన్నారు. దేశం శాంతి, మైనారిటీల రక్షణ కోసం తాత్కాలిక ప్రభుత్వ అధినేత చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# వ్యవసాయాన్ని మనమే కాపాడుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

నేడు ఆయన సమావేశమయ్యారు.వైకాపా ప్రభుత్వ అరాచకంతో రాష్ట్రం ఆర్థికంగా చాలా వెనుకబడిందన్నారు. రూ.12 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం రైతులకు రూ.1,674 కోట్ల ధాన్యం బకాయిలు ఉంచిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని విడుదల చేయాలని.. ఆమేరకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు చెప్పారు. కష్టకాలంలో ఉన్నా గత నెలలో రూ.వెయ్యి కోట్లు విడుదల చేశామని.. ఇప్పుడు మిగిలిన రూ.674 కోట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 35,374 మంది రైతుల ఖాతాల్లో రూ.472 కోట్లు వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రైతులకు గోతాలు కూడా అందజేయలేదని విమర్శించారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు వేస్తామని మంత్రి చెప్పారు. నష్టపోయిన కౌలు రైతులను ఆదుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఏమాత్రం వెనుకాడబోమని.. చివరి గింజ వరకూ కొంటామని చెప్పారు. జగన్ ప్రభుత్వ హయాంలో సివిల్ సప్లయిస్‌కు రైతులు ధాన్యం అమ్మారన్నారు. రైతులకు అప్పటి వైసీపీ సర్కారు నగదు చెల్లించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 84 వేల 724 మంది రైతులకు 1,674 కోట్లు రూపాయలు బకాయిలను జగన్ ప్రభుత్వం పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం మొదటి దశలో 1000 కోట్లను రైతులకు పంపిణీకి ఏర్పాటు చేసిందన్నారు. గత ప్రభుత్వం రైతులను సంక్షోభంలో నెట్టేసిందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు డబ్బులు కూడా చెల్లించలేదన్నారు. రూ. 40,500 కోట్ల రుణాలు సివిల్ సప్లై సంస్థ పేరు మీద గత ప్రభుత్వం రుణాలు తీసుకుందని వెల్లడించారు. గత ప్రభుత్వం ఆర్థికంగా చేసిన అరాచకాలకు బ్యాంకులు భయపడిపోయాయన్నారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక తాము ఫోన్ చేస్తుంటే బ్యాంకర్లు ఫోన్లు ఎత్తడం మానేశారని మనోహర్ తెలిపారు. రైతులకు ఎక్కడా ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ఎటువంటి కష్టాలు లేకుండా పని చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# వైసిపి పాలనలో అక్రమ కేసులు..!

(మొదటిపేజీ తరువాయి)

చేస్తారని జగన్ భయపడుతున్నారని అన్నారు. సిఎంగా ప్రజలను పట్టించుకోలేదని, ఇప్పుడేమో ప్రజల్లోకి రాలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. రాజమహేంద్రవరం జైలును పరిశీలించిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో 20 వేల మంది పోలీసుల కొరత ఉంటే ఆయనకు 900 మంది సెక్యూరిటీ కావాలా? మా అధినేత చంద్రబాబు ఎలాంటి తప్పు చేయక పోయినా 53 రోజులు జైలులో పెట్టారు. నేడు పరిస్థితులు తారుమారయ్యాయి. స్నేహ బ్లాక్ వద్దకు వెళ్లాక భావోద్వేగానికి గురయ్యాను. జైలులో ఖైదీల సౌకర్యాలు పరిశీలించాను' అని అనిత తెలిపారు. జగన్ భద్రతను ఎవరూ తొలగించలేదని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. సెక్యూరిటీ లేకపోతే ప్రజలు తిరగబడతారని భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. రూల్స్ ప్రకారం మాజీ ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన భద్రత కల్పించామని చెప్పారు. రాజమండ్రి సెంట్రల్ జైలును హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం పరిశీలించారు. జైలు ఆధ్వర్యంలో పెట్రోలు బంక్‌ను ప్రారంభించిన అనంతరం.. సెంట్రల్ జైలులో ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్నేహ బ్లాక్ వద్దకు వెళ్లాక హోం మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును జైలుకు పంపించడాన్ని ఆమె గుర్తుకు తెచ్చుకున్నారు. తమ నాయకుడిని 53 రోజులు అన్యాయంగా జైల్లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజులు గుర్తుకువచ్చి బాధగా అనిపిస్తుందని అన్నారు. వైసీపీ పాలనలో అక్రమ కేసులకు చంద్రబాబు కూడా బాధితుడిగా మారారని పేర్కొన్నారు. అక్రమ పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు పాతాళానికి పడిపోయాయని తెలిపారు. వాళ్ల పాపాలు పండాయని.. అందుకే జన నాయకుడిని బాధపెట్టిన వైసీపీని పాతాళానికి తొక్కేలా ప్రజలు బలమైన తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో సెంట్రల్ జైలులో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వంగలపూడి అనిత తెలిపారు. జైలు సిబ్బందికి ఆరోగ్య భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. పోలీసు సిబ్బంది తరహాలో తమకు కూడా ఈఎల్స్ కావాలని జైలు సిబ్బంది అడిగారని.. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. సెంట్రల్ జైలులో డీఅడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను కూడా ప్రభుత్వానికి విన్నవిస్తానని అన్నారు. అలాగే ఖైదీలకు క్షమాభిక్షను కూడా తిరిగి తీసుకొస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో సీఎం చంద్రబాబుని ఎన్ని అవమానాలకు గురి చేశారో గుర్తుకు వస్తే మనసుకు బాధ కలుగుతుందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. జైలు పరిసరాలను గమనించారు. ఈ సందర్భంగా అప్పటి వైసీపీ ప్రభుత్వం సీఎం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి రాజమండ్రి సెంట్రల్ జైలుకి పంపించడాన్ని అనిత గుర్తు చేసుకున్నారు. లోపల కలియదిరిగిన ఆమె స్నేహ బ్లాక్ చూడగానే భావోద్వేగానికి గురయ్యారు. మాజీ సీఎం జగన్ సర్కార్ చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి 52 రోజులు అకారణంగా జైల్లో పెట్టి వేధించింది. ఆయన్ని రాజమండ్రి సెంట్రల్ జైల్లోని స్నేహ బ్లాక్‌లో ఉంచారు. స్నేహ బ్లాక్‌లో వసతులను చూసి అనిత చలించిపోయారు. వైసీపీ కక్ష సాధింపు రోజులు గుర్తుకువచ్చి బాధపడ్డారు.రానున్న రోజుల్లో సెంట్రల్ జైల్లో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతాం' అని వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# వయనాడ్ విలయం..

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. వీరి కోసం చలియార్ నది, పరిసర అటవీ ప్రాంతాల్లో ముమ్మర గాలింపు చేపట్టినట్లు వెల్లడించారు. వయనాడ్‌లో జులై 30న కొండచరియలు విరిగిపడిన ఘటనలో 229 మంది చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. వీరిలో 51 మందిని ఇంకా గుర్తించాల్సి ఉందని తెలిపింది. వీరికి సంబంధించిన డీఎన్ఏ నివేదిక ఆగస్టు 13లోగా వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు దాదాపు 130 మంది ఆచూకీ ఇంకా లభించలేదని ప్రభుత్వం వెల్లడించింది. వీరికోసం గడిచిన రెండు వారాలుగా ముమ్మర గాలింపు కొనసాగుతోంది. ఎన్డీఆర్ఎఫ్, పోలీస్, అగ్నిమాపక, అటవీశాఖలకు చెందిన 190 మంది సభ్యుల బృందం.. వరదలు చోటుచేసుకున్న ప్రాంతాన్ని జల్లెడపడుతున్నాయి. ఇందులో భాగంగా చలియార్ నది, దాని పరివాహక ప్రాంతాలు, సమీప అడవులపై దృష్టిసారించినట్లు ఏడీజీపీ ఎం ఆర్ అజిత్ కుమార్ పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలను ఇప్పటికే ఒకసారి గాలించామని, తాజాగా నది, దాని తీర ప్రాంతాలపై దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. ఎగువ ప్రాంతం మొత్తం పూర్తికాగా, ప్రస్తుతం దిగువన తమ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. అయితే, నీటి స్థాయిలు తగ్గడంతో మృతదేహాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. భారీ వర్షం కారణంగా సెర్చ్ ఆపరేషన్‌కు అంతరాయం కలుగుతోందన్నాయి. అయితే, సోమవారం చేపట్టిన గాలింపులో పలు శరీర భాగాలు లభ్యమైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

**- మయూరి శ్యామ్ యాదవ్**



**గూడూరు,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని శ్రీ కృష్ణా సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం గుడూరు పట్టణం లోని గమళ్ళపాలెం ప్రాంతంలో ఉన్న మెప్మా సౌజన్యంతో మై ఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గృహం నందు మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో అన్న దానాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి, రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ ప్రమాదకర వ్యక్తి

**సినీ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 12 :** 'రాహుల్ గాంధీ చాలా ప్రమాదకరమైన వ్యక్తి. అంటూ..సినీ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి బచ్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. అతడు ప్రధాని కాలేదనే నిరాశలో దేశ ఆర్థిక పరిస్థితిని అస్థిరపరచడానికి ప్రయత్నిస్తున్నారు. హిండెన్‌బర్గ్ నివేదికను ఆధారంగా చేసుకొని, స్టాక్ మార్కెట్ గురించి అసంతృప్తికర వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలు ఆయనను ఎప్పటికీ గెలిపించరు. రాహుల్ ఎప్పటికీ ప్రతిపక్షంలోనే ఉండిపోతారు' అంటూ కంగన ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాహుల్ వ్యాఖ్యలపై భాజపా నేత రవిశంకర్ ప్రసాద్ మండిపడ్డారు. భారతీయ స్టాక్ మార్కెట్ క్రాష్ అవ్వాలని, ఎకానమిని ధ్వంసం చేయాలని కాంగ్రెస్ కోరుకుంటుందని దుయ్యబట్టారు. కాగా హిండెన్‌బర్గ్ నివేదికపై రాహుల్ గాంధీ స్పందిస్తూ.. 'సెబీ' పవిత్రత దెబ్బతిందని విమర్శించారు. 'ఛైర్‌పర్సన్‌పై వచ్చిన ఆరోపణలతో సెబీ పవిత్రత మసకబారింది. దేశవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు ప్రస్తుతం ప్రభుత్వానికి మూడు ప్రశ్నలు వేస్తున్నారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి ఇంకా ఎందుకు రాజీనామా చేయలేదు? ఒకవేళ ఇన్వెస్టర్లు తాము కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతే.. ఎవరు జవాబుదారీగా ఉంటారు? ప్రధాని మోదీనా? సెబీ ఛైర్‌పర్సనా? లేదా అదానీనా? ఈ అంశాన్ని సుప్రీంకోర్టు మరోసారి సుమోటోగా పరిశీలిస్తుందా?' అని 'ఎక్స్' వేదికగా ప్రశ్నలు లేవనెత్తారు.



ఒంగోలులోని నీటి పారుదల శాఖ కార్యాలయంలో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్‌పై ఇరిగేషన్ ఎస్.ఈ అబుతలీంతో పలు అంశాలను చర్చించిన తెలుగు దేశం పార్టీ యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి



జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి

## "ప్రతి చుక్క-ఎక్కువ పంట" పథకం అమలుపై

# మాగుంట ప్రశ్న



**ఒంగోలు, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):**దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో "ప్రతి చుక్క ఎక్కువ పంట" పథకం అమలు, లక్ష్యాలు, విజయాలు, కరువు ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి మరియు పథక లాభాలపై అవగాహన గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ శాఖ సహాయక మంత్రి, రాంనాద్ ఠాకూర్ సమాధానమిస్తూ-వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం పెంపు లక్ష్యంతో, పంట ఉత్పాదకత అదాయాన్ని పెంచుటకు సూక్ష్మ నీటిపారుదల సాంకేతికతను ప్రోత్సహించుటకు మరియు రైతులకు అవగాహన కల్పించుటకు ప్రభుత్వం "ప్రతి చుక్క-ఎక్కువ పంట" పథకాన్ని 2015-16 నుండి రాష్ట్ర కృషి వికాస్ యోజన క్రింద అమలు చేయు చున్నదని తెలిపారు. ఈ పథకంలో సూక్ష్మ నీటిపారుదల సాంకేతికతతో, గత 5 సంవత్సరాలలో దేశం మొత్తంలో 48,02,579 మంది రైతుల 53,68,297 హెక్టార్ల భూమి వినియోగంలోకి రాగా, ఆంధ్రప్రదేశ్‌లో 2,73,888 మంది రైతుల 3,09,111 హెక్టార్ల భూమి వినియోగంలోకి వచ్చిందని తెలిపారు. కాగా ప్రకాశం జిల్లాలో 31,384 హెక్టార్ల భూమి వినియోగంలోకి వచ్చిందని తెలిపారు. నితి ఆయోగ్ సంస్థ ఆధ్యాయనం ప్రకారం పొలంలో నీటి వినియోగ సామర్థ్యం, పంట ఉత్పాదకత, ఉపాది అవకాశాల సృష్టి మరియు రైతుల ఆదాయం పెంపు వంటి జాతీయ ప్రాధాన్యతలు కలిగి వున్నాయని తెలిపారు. నీటి కొరత మరియు భూగర్భ జలాలు లేని మైదాన ప్రాతాలలో సూక్ష్మ నీటిపారుదల సాంకేతికత వినియోగానికి ప్రాధాన్యతను ఈ పథకం ఇస్తుందని మరియు కృషి విజ్ఞాన్ కేంద్రాలు రైతులకు పలు పంటలపై శిక్షణతో పాటు క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించి సమర్థవంత నీటిపారుదల పద్దతులు మరియు సాంకేతికతను తెలియజేస్తాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.



## కీర్తిశేషులు

## ఆచంట వెంకటరత్నం నాయుడు

# రంగస్థల రారాజు

**విజయవాడ, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):**తెలుగు నాటక రంగానికి ప్రపంచ స్థాయిలో ఖ్యాతి తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి కీర్తిశేషులు ఆచంట వెంకటరత్నం నాయుడు అని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సోమవారం ఉదయం ప్రముఖ రంగస్థలం నటులు, రాష్ట్రపతి పురస్కార గ్రహీత, కళా రత్న, నటసార్వభౌమ, రంగస్థలం రారాజు కీర్తిశేషులు ఆచంట వెంకటరత్నం నాయుడు కాన్స విగ్రహాన్ని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం ప్రాంగణంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఆచంట వెంకటరత్నం నాయుడు కుమారుడు ఆచంట బాలాజీ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, అవనిగడ్డ శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటుచేసిన సభలో వెంకయ్య నాయుడు మాట్లాడారు. తెలుగు పౌరాణిక పద్య నాటక రంగస్థలంపై ఐదు దశాబ్దాలకు పైగా తనదైన ముద్రతో నటించి, బాసించి సోబిల్లిన రంగస్థల రారాజు వెంకటరత్నం నాయుడు అని అన్నారు. ఆటువంటి మహనీయుని జ్ఞాపకార్థం విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం గర్వంగా ఉందన్నారు. తెలుగు నేల ఉన్నంతకాలం ఆచంట ఖ్యాతి ఇనుమడింప చేస్తూనే ఉంటుందన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందులు దుర్గేష్ మాట్లాడుతూ ఆచంట వెంకటరత్నం నాయుడు లాంటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన మహనీయులు మన మధ్య లేకపోవడం బాధాకరంగా ఉన్న ఆయన జ్ఞాపకాలు, కళా రంగానికి ఆయన చేసిన సేవలు కృషి మరువలేని అన్నారు. తెలుగు నాటక రంగం



చిరస్థాయిగా నిలిచిపోతుందంటే ఆచంట వంటి మహనీయుల కృషివల్లేనని అన్నారు. సభాధ్యక్షులు, అవనిగడ్డ శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కళామతల్లి ముద్దుబిడ్డ ఆచంట వెంకటరత్నం నాయుడు తెలుగు జాతి ఉన్నంత కాలం గుర్తిండిపోతారన్నారు. ఏ పాతనైనా అవలీలగా పోషించగలిగిన ఆచంట వంటి రంగస్థలం నటులను గుర్తుంచుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ఆచంట బాలాజీ నాయుడు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఇంత మహోన్నత కార్యక్రమం జరగలేదని, ఇలాంటి కార్యక్రమాలు ఇకపై తరచుగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాబంధు, వ్యాపారవేత్త బడేటి ధర్మారావు, కళాపోషకులు దాసరి రాము, రోడ్ సేఫ్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు ఎన్జీవో సభ్యులు బేతు రామమోహనరావు, నాటక రంగ ప్రముఖులు బొబ్బిళ్ళ పాటి వెంకట కృష్ణ సాయి, వ్యాసకర్త, తెలుగు నాటక రంగ వైభవం నూలు సాంబశివరావు, గుడివాడ కళాకారుల సంఘం అధ్యక్షులు బి రామ్మోహన్ రెడ్డి, రావి వెంకట్, అంబటి మధుమోహన కృష్ణ, గోళ్ల నారాయణరావు, వేముల హజార్తయ్య గుప్తా, ఆచంట బాలాజీ నాయుడు, బోజ్జా గౌరీ శంకర్, పి.హరిత కుమారి, కంది గంగాధరరావు, పివిఎల్ నరసింహం, బొమ్మ రెడ్డి రవి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళా రంగంలో విశేష సేవలు అందిస్తున్న పలువురు కళాకారుల, కళ పోషకులను సత్కరించారు. శ్రీకృష్ణ రాయబారం, చింతామణి, సత్య హరిచంద్ర నాటకాలను ప్రదర్శించారు.



## రెవిన్యూ సదస్సులకు

# ఆర్‌పి సిసోడియా

### విజయనగరం, విశాఖలలో నాలుగు రోజుల పర్యటన



**విజయవాడ,ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రెవిన్యూ సదస్సులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవి న్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు) ఆర్‌పి సిసోడియా స్వయంగా హాజరవుతున్నారు. పదహేనవ తేదీ సాయంత్రానికి విశాఖపట్నం చేరుకుని, 16వ తేదీ ఉదయం విజయనగరం వెళతారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలోనే అందుబాటులో ఉండి అక్కడి రెవిన్యూ సదస్సులను అకస్మికంగా సందర్శిస్తారు. కనీసం సాయంత్రం లోపు రెండు, మూడు సదస్సులకు హాజరుకావాలని సిసోడియాను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. తిరిగి రాత్రికి విశాఖపట్నం చేరుకుని 17వ తేదీ ఉదయం నుండి సాయంత్రం వరకు విశాఖపట్నంలో బస చేస్తారు. స్థానికంగా ఉన్న శాసనమండలి ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకుని రెవిన్యూ సదస్సులకు నేరుగా హాజరు కాకూడదని నిర్ణయించుకున్నారు. అయితే విశాఖపట్నం కలెక్టరేట్‌తో సహా స్థానిక రెవి న్యూ కార్యాలయాలను సందర్శించి ప్రభుత్వ ప్రాధాన్యతలపై అధికారులతో సమావేశం అవుతారు. మదన పల్లి సంఘటన నేపధ్యంలో అయా కార్యాలయాలలో రెవిన్యూ దస్త్రాల భద్రతపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. 18వ తేదీ ఉదయం విశాఖపట్నం నుండి రోడ్డు మార్గంలో బయలు దేరి విజయవాడ చేరుకుంటారు.



## వైసీపీకి ఎమ్మెల్సీ దువ్వాడ

# రాజీనామా చేయాలి

### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి డిమాండ్

**అమరావతి, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):**వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దువ్వాడ వ్యవహారంపై ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. శ్రీనివాస్‌కు కుటుంబం మీద ఏమాత్రం గౌరవం ఉన్నా శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆనం డిమాండ్ చేశారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముస్తాబవుతున్న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం

ఆంధ్రపత్రిక ఫొటో: సిహెచ్.విజయభాస్కర్

## రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా

# మార్చుతాం



- అమరావతి బ్రాండింగ్‌తో ఐపీఎల్ క్రికెట్ టీంను ప్రమోట్ చేస్తాం.
- రవాణా మరియు యువజన, క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా వచ్చే ఐదేళ్లలో తయారు చేస్తామని, అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, క్రీడాకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ముందు కు సాగుతామని రవాణా మరియు యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార సంస్థ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందని, చివరలో ఆడుదాం ఆంధ్రా అంటూ అబాసుపాలు కార్యక్రమం నిర్వహించి, అందులో కూడా రూ.120 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ఆధారాలను సేకరిస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. అమరావతి పేరుతో వచ్చే ఐదేళ్లలో ఐపీఎల్ క్రికెట్ జట్టును ప్రమోట్ చేయనున్నమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గల్లీ నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు క్రీడల ప్రోత్సహకానికి కృషి చేస్తామని తెలిపారు. క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించి వారిలో క్రీడాసక్తి పెంపొందించి ఉత్తమ క్రీడాకారులుగా రాణించేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా అవసరమైన క్రీడా మైదానాలు, స్టేడియంల నిర్మాణానికి పెద్దపీట వేస్తామన్నారు. క్రీడా వికాస కేంద్రాలు, గ్రామ స్థాయిలో క్రీడల నిర్వహణ, ప్రోత్సాహంపై సీఎంతో చర్చిస్తామన్నారు.

## స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా

# బొత్స నామినేషన్



**విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రపత్రిక):**విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌కు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాన్ని బొత్సతో పాటు సతీమణి ఝాన్సీ మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌లు కలసి అందజేశారు. జిల్లాలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు 530 పైగా వైసిపికి చెందిన వారు ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి సభ్యులు లేరని ఎమ్మెల్సీ అభ్యర్థిని బరిలో కూటమి పోటీ చేయడం ఏమిటని అన్నారు. ఎన్నికల ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని కోరుకుంటున్నాను. స్పష్టమైన మెజార్టీ వైసీపీకి ఉన్నప్పుడు టీడీపీ పోటీ ఎందుకు పెట్టడం వెనుక ఆంతర్యం ఏంటో అర్థం అవుతుందన్నారు. ఎవరో బిజినెస్మెన్ తీసుకొచ్చి పోటీకి పెడతారని ప్రచారం జరుగుతుందన్నారు. బొత్స సత్యనారాయణ. రాజకీయాలంటే వ్యాపారమా అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.



## నేడు, రేపు విశాఖ నేతలతో

# వైఎస్ జగన్ భేటీ

**తాడేపల్లి, ఆగస్టు 12(ఆంధ్రపత్రిక):**ఉమ్మడి విశాఖలో ఎమ్మెల్సీ ఎన్నికలపై వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలోనే ఉమ్మడి విశాఖ జిల్లా నేతలతో వైఎస్ జగన్ వరుసగా నేడు, రేపు సమావేశం కాబోతున్నారు. కాగా, విశాఖ ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీ ఎన్నికపై వైఎస్ జగన్ దృష్టిసారించారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఉమ్మడి విశాఖలో ఐదు నియోజక వర్గాలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీలతో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. కాగా.. రేపు, ఎల్లుండి మిగిలిన నియోజకవర్గాల నేతలు ఆయన సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీ కారణంగా ఇతర నాయకులు జగన్‌ను కలిసేందు కు అవకాశంలేదని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వెల్లడించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం వైఎస్సార్‌సీపీదేనని ధీమా వ్యక్తం చేశారు.



## ఆకాశమే హద్దుగా విద్యార్థులు

# లక్ష్యాన్ని చేరుకోవాలి

### -ఎస్ఆర్ఎం విద్యార్థులతో భారత రాయబారి దీపక్ వోహ్రా

**అమరావతి, ఆగస్టు 11 (ఆంధ్రపత్రిక):**ఆకాశమే హద్దుగా ఇంజినీరింగ్ విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలని భారత రాయబారి, లడక్ ఏరియాలో ప్రధానమంత్రి ప్రత్యేక సలహాదారు దీపక్ వోహ్రా పిలుపునిచ్చారు. యూనివర్సిటీలోని అబ్దుల్ కలామ్ ఆడిటోరియంలో సోమవారం ఈ ఏడాది ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరిన నూతన విద్యార్థులకు 'ఉడాన్' పేరిట ఓరియెంటేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి దీపక్ వోహ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా నేతృత్వంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం జరిగింది. అనంతరం నూతన విద్యార్థులను ఉద్దేశించి దీపక్ వోహ్రా ఉత్సాహ పూరిత ప్రసంగం చేశారు. భారత ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని సూచించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మనోజ్కుమార్ అరోరా వర్సిటీ డీన్లు, డైరెక్టర్లు, ప్రొఫెసర్లు, వివిధ విభాగాల ఆధిపతులను పరిచయం చేశారు. యూనివర్సిటీలో విద్యార్థులకు కల్పించిన సదుపాయాలు, లేబొరేటరీలు, పరిశోధనల గురించి వివరించారు. స్టూడెంట్స్ అఫైర్స్ అసోసియేట్ డైరెక్టర్ రేవతీ భాలక్రిష్ణన్ తన ప్రసంగంలో యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ టీఆర్ పారివేందర్, ప్రో ఛాన్సలర్ డాక్టర్ సత్యనారాయణన్



తరపున నూతన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్, వీసీ మనోజ్ కుమార్,అకడమిక్స్ డీన్ డాక్టర్ వినాయక్‌లు ముఖ్య అధిధి దీపక్ వోహ్రాకు జ్ఞాపికను బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్లు సీవీ టామి, డాక్టర్ భరద్వాజ్, డైరెక్టర్లు అనిల్ నిగమ్, అనూప్ సింగ్, పంకజ్ బల్వేరియా, సీఎఫ్వో సుమ, అడ్మిషన్స్ డైరెక్టర్ యల్లంపల్లి శివశంకర్‌లు పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com